


www.vishalabharati.com
epaper:vishalabharati.com

ఆదివారం, హైదరాబాద్
07.04.2024
సంపుటి:2 సంచిక: 177

# విశాల భారతి
తెలుగు దిన పత్రిక



# ఇది ప్రజల మేనిఫెస్టో

- చెప్పింది చెప్పినట్టు అమలు చేస్తాం
- తెలంగాణలో ఆరు గ్యారెంటీలు అమలు చేశాం
- కేంద్రంలోనూ అమలు చేసి తీరుతాం
- అన్ని వర్గాలకు న్యాయం చేస్తాం
- తుక్కుగూడ సభలో రాహుల్ గాంధీ

**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**

'తెలంగాణలో కొన్ని నెలల కిందట రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల కోసం మేం 6 గ్యారంటీలను ఇక్కడే తుక్కుగూడ వేదికగా ఆవిష్కరించాం. ఇప్పుడు సార్వత్రిక ఎన్నికల కోసం న్యాయ పత్రం పేరుతో హామీల మేనిఫెస్టోను ఆవిష్కరించాం. మేం ఇక్కడ చెప్పినప్పుడు కాంగ్రెస్ గ్యారంటీలు. కానీ తరువాత అవి ప్రజల గొంతు వినిపించిన గ్యారంటీలుగా మారాయి. రూ.500కే ఎల్పీజీ గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల ఉచిత్ విద్యుత్, ఆర్టీసీలో మహిళలకు ఉచిత ప్రయాణం అయినా చెప్పినట్లుగానే అమలు చేసింది కాంగ్రెస్ ' అని రాహుల్ గాంధీ స్పష్టం చేశారు. తుక్కుగూడ వేదికగా రాహుల్ గాంధీ తెలంగాణలో లోక్ సభ ఎన్నికలకు శంఖారావం పూరించారు. గత ఏడాది సెప్టెంబర్ లో 6 గ్యారంటీలు ప్రకటించిన తుక్కుగూడలోనే కాంగ్రెస్ మరో సభ నిర్వహిస్తోంది. తుక్కుగూడ వేదికగా రాహుల్ గాంధీ సార్వత్రిక ఎన్నికలకు 5 గ్యారంటీ కాంగ్రెస్ మేనిఫెస్టో విడుదల చేశారు. అంతకుముందు రాహుల్ గాంధీ ఢిల్లీ నుంచి విమానంలో శంషాబాద్ చేరుకున్నారు. ఎయిర్ పోర్ట్ నుంచి బయలుదేరి కాంగ్రెస్ తుక్కుగూడలో నిర్వహిస్తోన్న జన జాతర సభకు హాజరయ్యారు. రాహుల్ గాంధీ ఇంకా మాట్లాడుతూ.. 'దేశ వ్యాప్తంగా నిరుద్యోగ సమస్య తీవ్రంగా ఉంది. అలాంటి పరిస్థితుల్లో తెలంగాణ ప్రభుత్వం 30 వేల ఉద్యోగాలను ఇచ్చింది. రాష్ట్రంలో ఇచ్చిన హామీలను నెరవేర్చాం. ఈ మేనిఫెస్టో కాంగ్రెస్ పార్టీది కాదు, ప్రజలకు కావాల్సిన మేనిఫెస్టో. ప్రజలు కోరుకున్న మేనిఫెస్టో ఇది. మేనిఫెస్టోలో ప్రధానంగా 5 గ్యారంటీలు ఉన్నాయి.

1) నిరుద్యోగులకు లక్ష రూపాయల జీతం వచ్చే ఉద్యోగాలను అందిస్తాం. అప్రెంటిస్ కార్యక్రమం మొదలుపెట్టాలని నిర్ణయించాం. జాతీయ ఉపాధి తరహాలో దేశ వ్యాప్తంగా ఏడాది పాటు అప్రెంటిస్ షిప్ ట్రైనింగ్ ఇస్తాం. ప్రభుత్వ, ప్రైవేట్ రంగ సంస్థల్లో లక్ష



రూపాయల జీతం వచ్చేలా చేస్తాం. యువలకులకు సంబంధించి ఎన్నో విషయాలు చేర్చినట్లు మేనిఫెస్టో చూస్తే మీకు అర్థమవుతుంది.

2) ఉద్యోగం చేసే మహిళలు కుటుంబసభ్యుల బాగోగులు చూసుకుంటూ రెండు డ్యూటీలు చేస్తున్నారు. ప్రధాని మోదీ ప్రభుత్వం వచ్చాక మిగతా 2లో



### ఛత్తీస్‌గఢ్ సరిహద్దుల్లో
## మరో భారీ ఎన్‌కౌంటర్

- ముగ్గురు మావోయిస్టులు మృతి
- ఏకే 47, ఎల్ఎంజీ పేలుడు పదార్థాలు స్వాధీనం మిగతా 2లో

## రాహుల్.. దమ్ముంటే చర్చకు రా..

- చేతగాక అధ్యక్ష పదవికి రాజీనామా చేశావ్
- ఆరు గ్యారంటీలు అమలుచేయకుండా అబద్ధాలు
- కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఆగ్రహం

**విశాలభారతి,స్టేట్ బ్యూరో :**



రాష్ట్రంలో ఆరు గ్యారెంటీలు అమలు చేయమంటే.. వాటిని అమలు చేయకుండా రాహుల్ గాంధీ అబద్ధాలు చెబుతున్నారని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి విమర్శలు చేశారు. ఆరు గ్యారెంటీల అమలు అంశంలో రాహుల్ కు దమ్ము, ధైర్యం ఉంటే చర్చకు రావాలని కిషన్ రెడ్డి సవాల్ విసిరారు. తాను చర్చకు సిద్ధమని, రాహుల్ గాంధీ రావాలన్నారు. తుక్కుగూడ బహిరంగ సభలో రాహుల్ వ్యాఖ్యలపై కిషన్ రెడ్డి స్పందించారు. నాంపల్లి బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో శనివారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన ఫైరయ్యారు. రాహుల్ గాంధీకి చేతకాక కాంగ్రెస్ అధ్యక్ష పదవికి రాజీనామా చేశారని ధ్వజమెత్తారు. అలాంటి వ్యక్తి ఇప్పుడు చాలా పెద్ద పెద్ద మాటలు మాట్లాడుతున్నాడని విరుచుకుపడ్డారు. తెలంగాణలో నిరుద్యోగ భృతి ఇచ్చేందుకు దిక్కులేదని, అలాంటి వ్యక్తి దేశం గురించి మాట్లాడుతున్నారని మండిపడ్డారు. తెలంగాణలో రైతు రుణమాఫీ ఎందుకు మిగతా 2లో

# తెలంగాణలో వ్యవసాయ సంక్షోభం

- కేసీఆర్ బాటలోనే బీఆర్ఎస్ శ్రేణుల దీక్షలు
- పంటలకు బోనస్ ఇస్తామన్న హామీ ఏమైంది
- కావాలంటే ఈసీకి లేఖ రాయండి
- మేం సపోర్ట్ చేస్తాం : మంత్రి కేటీఆర్

వివరాలు 2లో



## కాంగ్రెస్ మేనిఫెస్టోలో ముస్లిం లీగ్ చాయలు

- ఆశలు, ఆశయాలు లేని అసమర్థ మేనిఫెస్టో
- దేశ ప్రగతిపై విజన్ లేదు
- ప్రధాని నరేంద్రమోడీ



**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**

నేటి భారత్‌కు కావాల్సిన ఆశలు, ఆశయాలకు దూరంగా ప్రతిపక్ష పార్టీ ఉందని, కాంగ్రెస్ పార్టీ మ్యానిఫెస్టో ముస్లిం లీగ్ భావజాలాన్ని పోలి ఉన్నదని ప్రధాని మోదీ అన్నారు. ప్రధాని మోదీ తొలిసారి కాంగ్రెస్ మ్యానిఫెస్టోపై స్పందించారు. కాంగ్రెస్ మ్యానిఫెస్టోలో స్వాతంత్రోద్యమం నాటి ముస్లిం లీగ్ ఆనవాళ్లు ఉన్నాయని, కొంత భాగం లెఫ్టిస్ట్ భావజాలం నిండి ఉన్నట్లు ప్రధాని ఆరోపించారు. యూపీలోని షహరాన్‌పుర్‌లో జరిగిన ఎన్నికల సభలో ప్రధాని మోదీ ప్రసంగించారు. దేశ స్వతంత్ర్యం కోసం పోరాడిన కాంగ్రెస్ పార్టీ కథ కొన్ని దశాబ్ధాల క్రితమే ముగిసిందని ప్రజలు అనుకుంటున్నారని మోదీ తెలిపారు. ఆశలు, ఆశయాలు లేని కాంగ్రెస్ పార్టీ తన మ్యానిఫెస్టోతో దేశాన్ని ముందుకు నడిపించలేదన్నారు. జాతీయ ప్రయోజనాల కోసం కాంగ్రెస్ వద్ద ప్రణాళికలు లేవని, దేశ ప్రగతి పట్ల విజన్ కూడా లేదని మోదీ అన్నారు.

## ఉగ్రవాదులు పాకిస్థాన్ పారిపోయినా విడిచిపట్టం

- అక్కడికి వెళ్లి మట్టు పెడతాం
- శాంతికి విఘాతం కలిగిస్తే తాట తీస్తాం
- మేం పొరుగుదేశాలతో సంబంధాలు కొనసాగించాలని చూస్తున్నాం


**విశాలభారతి,నేషనల్ బ్యూరో:**




పాకిస్థాన్ లో ఉగ్రవాదుల మిస్టరీ మరణాల వెనుక భారత్ హస్తం ఉందంటూ యూకే మీడియా రాసిన కథనంపై రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ తీవ్రంగా స్పందించారు. దేశ శాంతిభద్రతలకు విఘాతం కలిగించే ఉగ్రవాదులను ప్రభుత్వం విడిచిపెట్టదని తేల్చిచెప్పారు. జాతీయ మీడియాతో మాట్లాడుతూ కేంద్రం వైఖరిని స్పష్టం చేశారు.

''దేశంలో శాంతికి విఘాతం కలిగించేందుకు ఏ ఉగ్రవాది అయినా ప్రయత్నిస్తే.. తగిన సమాధానం చెప్తాం. ఒకవేళ వారు పాకిస్థాన్‌కు పారిపోయినా వదలం. అక్కడికి వెళ్లి మరీ మట్టుపెడతాం. ప్రధాని మోదీ చెప్పింది అక్షరాలా నిజం. భారత్ శక్తిని పాకిస్థాన్ అర్థం చేసుకోవడం ప్రారంభించింది. అలాగే భారత్ ఎప్పుడూ ఏ దేశంపై దాడి చేయదు. వారి భూభాగాలను ఆక్రమించేందుకు యత్నించదు. తన పొరుగుదేశాలతో సత్సంబంధాలను కొనసాగించాలని కోరుకుంటుంది. ఎవరైనా అందుకు విరుద్ధంగా ప్రవర్తిస్తే మాత్రం ఉపేక్షించదు'' అని స్పష్టం చేశారు.

బ్రిటన్‌కు చెందిన 'ది గార్డియన్' పత్రిక భారత్‌పై ఇటీవల తీవ్ర ఆరోపణలు చేసింది. 2019లో పుల్వామా ఘటన తర్వాత నుంచి దేశానికి ప్రమాదకరంగా మారుతున్న వ్యక్తులను న్యూఢిల్లీ లక్ష్యంగా చేసుకొందని పేర్కొంది. భారత విదేశీ ఇంటెలిజెన్స్ సంస్థ 'రా' దాదాపు 20 హత్యలు చేసి ఉంటుందని ఆరోపించింది. భారత్, పాక్ ఇంటెలిజెన్స్ అధికారులు ఇచ్చిన సమాచారం ఆధారంగానే కథనం రాసినట్లు పేర్కొంది. దీనిపై ఇప్పటికే మన విదేశాంగ శాఖ స్పందించింది. ఇది పూర్తిగా తప్పుడు సమాచారమని, భారత వ్యతిరేక ప్రచారమని పేర్కొంది. ఇతర దేశాల్లో లక్షిత హత్యలు భారత్ ప్రభుత్వ విధానం కాదని పునరుద్ఘాటించింది. మిగతా 2లో







# ఇది ప్రజల మేనిఫెస్టో

**మొదటిపేజీ తరువాయి**

చాలా మంది పేదలయ్యారు. వీరి కోసం నారీ న్యాయ్ స్కీమ్ తీసుకొస్తున్నాం. ప్రతి పేద కుటుంబంలో ఓ మహిళకు ఏడాదికి రూ.1 లక్ష రూపాయలు అందిస్తాం. ఈ మొత్తాన్ని బ్యాంకు ఖాతాల్లో జమ అవుతాయి.

3) కిసాన్ న్యాయం దేశంలో వేల మంది రైతులు ఆత్మహత్య చేసుకుంటున్నారు. ప్రతిరోజూ 30 మంది రైతులు ఆత్మహత్య చేసుకుంటున్నారు. మోదీ సర్కార్ ధనవంతులకు రూ.16 లక్షల కోట్లు రుణమాఫీ చేసింది. రైతులకు ఏ న్యాయం చేయలేదు. మేం కేంద్రంలో అధికారంలోకి రాగానే రైతుల రుణమాఫీ చేస్తాం. పంట కనీస మద్ధతు ధరకు చట్టబద్ధత కల్పిస్తాం. ఎంఎస్ స్వామినాథన్ ఫార్ములా ప్రకారం కనీస మద్ధతు ధర కల్పించాలని కాంగ్రెస్ నిర్ణయం తీసుకుంది.

4) కార్మికులకు న్యాయం కార్మికులకు, కూలీలకు కనీస వేతనం తీసుకొస్తాం. జాతీయ ఉపాధి పథకం లోగానీ, ఇతర పథకాల కింద రోజువారి పనులు చేస్తే రోజూ కనీసం రూ.400 వచ్చేలా చర్యలు తీసుకుంటాం.

5) దేశంలో 50 మంది జనాభా వెనకబడి ఉన్నారు. 15 శాతం జనాభా దళితులు ఉన్నారు. 8 శాతం జనాభా ఆదివాసీలు, గిరిజనులు ఉన్నారు. 15 శాతం మైనార్టీలు ఉన్నారు. 5 శాతం జనాభా జనరల్ కేటగిరికి చెందిన నిరుపేదలు ఉన్నారు. మొత్తంగా చూస్తే 90 శాతం జానాభా వీరే. కానీ వీళ్లు ఏ పెద్ద సంస్థలో ఉండరు. వీరికి అంతగా అవకాశాలు లేవు. మీడియా కంపెనీ ఓనర్లను గమనిస్తే బీసీలు, ఎస్సీలు, ఎస్టీలు కనిపించరు. దేశంలో పెద్ద కంపెనీల జాబితా చూస్తే వీళ్లు ఒక్కరూ కనిపించరు. దేశాన్ని నడిపించే 90 మంది ఐఏఎస్ లలో ముగ్గురు బీసీలున్నారు. వీరిలో ఒక్క గిరిజనుడు, దళితులు ముగ్గురు మాత్రమే ఉన్నారని రాహుల్ గాంధీ అన్నారు. బడ్జెట్ లో ఖర్చయ్యే 100లో కేవలం 6 రూపాయలను దళితులు, ఆదివాసీలకు ఖర్చు పెడుతున్నారు. తెలంగాణలో చేసినట్లు దేశ వ్యాప్తంగా కుల గణన చేపడతాం.

**నన్ను తిడితే జైల్లో పెడతా**
**ఊరుకోవడానికి నేను జానారెడ్డిని కాదు**
**కేసీఆర్ కు చర్లపల్లి జైలులో డబుల్ బెడ్రూం సిద్ధం**
**కేసీఆర్ పదేండ్లు ఎక్కడ పోయారు**
**సీఎం రేవంత్ రెడ్డి**

లోక్‌సభ ఎన్నికల్లో ఇండియా కూటమిని గెలిపించాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పిలుపునిచ్చారు. జూన్ 9న దిల్లీలో మువ్వన్నెల జెండా ఎగరాలన్నారు. హైదరాబాద్ తుక్కుగూడలో నిర్వహించిన 'కాంగ్రెస్ జనజాతర' సభలో ఆయన ప్రసంగించారు. ఇటీవల అసెంబ్లీ ఎన్నికల్లో భారాసను తుక్కుతుక్కుగా ఎలా ఓడించామో.. కేంద్రంలో భాజపానూ అలాగే ఓడించాలన్నారు. కార్యకర్తలు సైనికుల్లా పోరాడాలని కోరారు. కార్యకర్తల కష్టం వల్లే రాష్ట్రంలో ఇందిరమ్మ రాజ్యం వచ్చిందన్నారు. " గుజరాత్ మోడల్‌పై 'వైబ్రెంట్ తెలంగాణ' ఆధిపత్యం చూపిస్తోంది. ఏటా 2 కోట్ల ఉద్యోగాలు ఇస్తామని మోదీ హామీ ఇచ్చారు. పదేళ్లలో మోదీ 20 కోట్ల ఉద్యోగాలు ఇవ్వాల్సి ఉండగా.. కేవలం 7 లక్షల ఉద్యోగాలు ఇచ్చారు. నల్ల వ్యవసాయ చట్టాలకు వ్యతిరేకంగా దిల్లీలో రైతులు 17 నెలలు పోరాడారు. ఈ క్రమంలో 750 మంది చనిపోయారు. బాధిత కుటుంబాలను మోదీ పరామర్శించలేదు. కేసీఆర్ పదేళ్లు రాష్ట్రాన్ని దోచుకున్నారు. పదేళ్లలో వందేళ్ల విధ్వంసం సృష్టించారు. ఏం మాట్లాడినా చూస్తూ ఊరుకుంటా అని కేసీఆర్ అనుకుంటున్నారు. అలా ఊరుకోవడానికి నేను జానారెడ్డిని కాదు.. రేవంత్‌రెడ్డిని. ఎలాబడితే అలా మాట్లాడితే కేసీఆర్‌ను జైలులో పెడతాం. ఆయనకు చర్లపల్లి జైల్లో డబుల్‌బెడ్ రూమ్ ఇల్లు కట్టిస్తాం. ఆయన కాలు విరిగింది. కూతురు జైలుకెళ్లారని జాలి చూపించాం. దిల్లీ నుంచి రాష్ట్రానికి నిధులు కావాలంటే.. 14 మంది ఎంపీలను గెలిపించండి" అని రేవంత్‌రెడ్డి పిలుపునిచ్చారు.

### ఛత్తీస్‌గఢ్ సరిహద్దుల్లో
## మరో భారీ ఎన్‌కౌంటర్

**విశాల భారతి,స్టేట్ బ్యూరో:**

తెలంగాణ, ఛత్తీస్‌గఢ్ సరిహద్దుల్లో గల ములుగు జిల్లా వెంకటాపురం కర్రెగుట్ట వద్ద భారీ ఎన్‌కౌంటర్ జరిగింది. ఈ ఎన్‌కౌంటర్‌లో ముగ్గురు మావోయిస్టులు మృతి చెందారు. అనంతరం ఘటనా స్థలం నుంచి తుపాకులు, ఇతర పేలుడు పదార్థాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. లోక్‌సభ ఎన్నికల వేళ మావోయిస్టు ప్రబావిత ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి పెట్టారు. అందుకే అనుమానిత ప్రాంతల్లో తనిఖీలు ముమ్మరం చేస్తున్నారు. ఈ క్రమంలో భద్రతా సిబ్బందికి, మావోయిస్టులకు మధ్య కాల్పులు జరుగుతున్నాయి. వరంగల్‌కు సమీపంలో జరిగిన ఈ ఎన్‌కౌంటర్‌లో ముగ్గురు మృతి చెందారు. వరంగల్‌కు ఆరు కిలోమీటర్ల దూరంలో కరిగుట్టలు వద్ద ఈ ఎన్‌కౌంటర్ జరిగింది. ఈ ఎదురుకాల్పుల్లో ముగ్గురు మృతి చెందారు. వారి వద్ద నుంచి ఒక ఏకే 47, ఒక ఎల్‌ఎంజీ ఇతర పేలుడు పదార్థాలు స్వాధీనం చేసుకున్నారు. ఈ మధ్య కాలంలో తెలంగాణ సరిహద్దుల్లో నిఘా పెరిగింది. మహారాష్ట్ర, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాలకు, ఆ రాష్ట్రాల నుంచి తెలంగాణకు వచ్చే పోయే వారిపై ప్రత్యేక నజర్ పెట్టారు. దీంతో తరచూ కాల్పుల ఘటనలు జరుగుతున్నాయి. ఎన్నికల్లో పెద్ద ఎత్తున హింసాత్మక ఘటనలకు మావోయిస్టులు ప్లాన్ చేశారన్న అనుమానంతో తనిఖీలు సాగుతున్నాయి. రిక్రూట్‌మెంట్‌లు కూడా భారీగా జరుగుతున్నాయన్న సందేహాలు పోలీసుల్లో ఉన్నాయి.


## రాహుల్.. దమ్ముంటే చర్చకు రా..

**మొదటిపేజీ తరువాయి**

చేయలేదని, రాష్ట్రంలో చేయలేని వారు దేశాన్ని ఉద్ధరిస్తారా? అంటూ నిలదీశారు. పంటలకు కనీస మద్దతు ధర పెంచింది ఎవరరో గుర్తుచేసుకోవాలని ఆయన రాహుల్ కు చురకలంటిచారు. కేంద్ర ప్రభుత్వంలో సీనియర్ ఐఏఎస్ లు బీసీలు లేకపోవడానికి కారణం కాంగ్రెస్ అని, ఆ పాపం హస్తం పార్టీదేనని విరుచుకుపడ్డారు. జగ్జీవన్ రామ్ ను ప్రధాని కాకుండా అడ్డుకున్నది కాంగ్రెస్ పార్టీయేనని కిషన్ రెడ్డి ఆగ్రహం వ్యక్తంచేశారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో ఒక్క బీసీని అయినా ముఖ్యమంత్రిని చేశారా? అని ప్రశ్నించారు. బీసీల గురించి మాట్లాడే నైతిక హక్కు కాంగ్రెస్ కు లేదని కిషన్ రెడ్డి ధ్వజమెత్తారు.

## ఫోన్ ట్యాపింగ్‌పై సీబీఐ విచారణ జరిపించండి

- గవర్నర్‌కు బీజేపీ మెమొరాండం
- కేంద్ర హోంశాఖకు సమాచారం ఇవ్వకుండానే జరిగింది
- ఆ శాఖతోనూ సంప్రదింపులు చేయండి
- రాజ్యసభ సభ్యుడు లక్ష్మణ్



**విశాలభారతి,స్టేట్ బ్యూరో :**

ఫోన్ ట్యాపింగ్ పై సీబీఐ విచారణ జరిపించాలని గవర్నర్ రాధాకృష్ణన్ కు రాజ్యసభ సభ్యుడు లక్ష్మణ్ కోరారు. ఈమేరకు శనివారం రాజ్ భవన్ కు ఆయనతో పాటు బీజేపీ రాష్ట్ర ప్రతినిధి బృందం వెళ్లి గవర్నర్ కు మెమొరాండం అందజేశారు. అనంతరం మీడియాతో ఆయన మాట్లాడారు. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో గత ప్రభుత్వం అత్యంత దారుణానికి పాల్పడిందని ఆయన విమర్శలు చేశారు. రాజకీయ నాయకుల ఫోన్లు, సినీ ప్రముఖులు ఫోన్లు, వ్యాపారవేత్తల ఫోన్లు కూడా ట్యాపింగ్ చేశారని ఆయన ఆరోపణలు చేశారు. విదేశాల నుంచి సాఫ్ట్ వేర్ తెచ్చి ఫోన్ ట్యాపింగ్ చేశారని తెలుస్తోందని ఆయన పేర్కొన్నారు. ప్రజాస్వామ్యంలో ఎక్కడా లేనివిధంగా గత ప్రభుత్వం వ్యవహరించిందని ఆయన ఫైరయ్యారు. ఇప్పుడు కేవలం పాత్రధారులు అరెస్ట్ అవుతున్నారని, సూత్రధారుల సంగతి బయటికి రావడం లేదన్నారు. ఫోన్ ట్యాపింగ్‌లో ఎంతటి వారినైనా విడిచిపెట్టబోమని రేవంత్ రెడ్డి చెబుతున్నారని, చర్యలు మాత్రం తీసుకోవడం లేదని విమర్శించారు. కానీ ఫోన్ ట్యాపింగ్ వెనుక బీఆర్ఎస్ సుప్రీం ఉన్నారనే పేరు వినిపిస్తున్నా.. ఆ సుప్రీం ఎవరేనేది బయట పెట్టడం లేదని మండిపడ్డారు. ఇజ్రాయిల్ నుంచి ట్యాపింగ్ సాఫ్ట్ వేర్ తెప్పించారని ఆయన చెప్పారు. అసలు దోషులు బయటపడాలంటే సీబీఐ దర్యాప్తు జరిపించాల్సిందేనని లక్ష్మణ్ గవర్నర్ ను కోరినట్లు వెల్లడించారు. గత ప్రభుత్వంలో మునుగోడు, దుబ్బాక, హుజూరాబాద్ ఉప ఎన్నికల్లో కూడా బీజేపీ నేతల ఫోన్లు ట్యాపింగ్ జరిగాయని, అందుకే నిష్పక్షపాత దర్యాప్తు కోసం సీబీఐ దర్యాప్తునకు ఆదేశించాలని గవర్నర్ కి విజ్ఞప్తి చేసినట్లు లక్ష్మణ్ స్పష్టంచేశారు.



## ఆడపిల్ల చదువుకు ముజీబ్ ఆర్థిక సహాయం

**తన తల్లిదండ్రుల పేరు ఆర్థిక చేయూత**

**విశాలభారతి,హైదరాబాద్:**

టీఎన్జీస్ యూనియన్, హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు డా.ఎస్.ఎం.హుస్సేని (ముజీబ్) యూనియన్ ఆఫీస్ లో అటెండర్ గా పని చేస్తున్న ముహమ్మద్ లతీఫ్ ఆడపిల్ల ఉన్నత చదువుల కొరకు ఆర్థిక సహాయం చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ ముజీబ్ మాట్లాడుతూ సంఘంలో మధ్యతరగతి కుటుంబాలు ఆర్థిక వ్యవస్థతో చదువుకోవాలన్న సమర్థవంతమైన ఆడపిల్లలు చదువుకోలేకపోతున్నందుకు చింతిస్తూనన్నారు. తన తల్లిదండ్రుల పేరు మీద తోచినంత ఆర్థిక సహాయం చేయడంలో ఉన్న ఆనందంతో జీవితం ధన్యం అన్నారు. ఇలాంటి కార్యక్రమంలో అందరూ ముందుకు రావాలని తెలిపారు

### కేసీఆర్ ప్రజల్లోకి వెళ్తే మంత్రులకు
## నిద్రపట్టడం లేదు

- ఉత్తమ్ కుమార్ కు సిగ్గు ఉందా
- మళ్లీ అధికారంలోకి కాంగ్రెస్ రాదు
- మేము వడ్డీతో సహా తిరిగి ఇస్తాం
- బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీష్ రావు



**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

కేసీఆర్ ప్రజల్లోకి వెళ్తే మంత్రులకు నిద్ర పట్టడం లేదని బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీష్‌రావు అన్నారు. జహీరాబాద్ లో పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సమావేశంలో శనివారం ఆయన మాట్లాడారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌పై మంత్రులు చేసిన వ్యాఖ్యలపై ఆయన స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. మంత్రులు తమకు ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారని.. రైతుల సమస్యల గురించి కేసీఆర్ మాట్లాడితే అమాత్యులు ఆయన్ను తిడుతున్నారని మండిపడ్డారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి 25 మంది బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కాంగ్రెస్ పార్టీలోకి వస్తున్నారని అంటున్నారని.. ఆయనకు సిగ్గు ఉందా.? అంటూ నిలదీశారు. రాహుల్ గాంధీ తన మేనిఫెస్టోలో ఇతర పార్టీ వాళ్లను పార్టీలోకి తీసుకోవద్దని పెడతారని విమర్శించారు. రాష్ట్రంలో ఉన్న కాంగ్రెస్ మంత్రులు మాత్రం ఇతర పార్టీల నుంచి తమ పార్టీలోకి తీసుకుంటామని అంటున్నారంటూ సెటైర్లు వేశారు.

కాంగ్రెస్ పార్టీ ఐదేళ్ల తర్వాత అటు సూర్యుడు ఇటు పొడిచినా మళ్లీ అధికారంలోకి రాదని హరీష్ రావు జోస్యం చెప్పారు. 'మీరు ఎన్ని చేస్తారో చేయండి. కానీ గుర్తు పెట్టుకోండి. మేము వడ్డీతో సహా మీకు తిరిగి ఇస్తాం.' అని హెచ్చరించారు. మీరు ఎన్ని చేసినా ఇచ్చిన హామీలన్నీ అమలు చేసే వరకూ మిమ్మల్ని వదిలిపెట్టమని.. వెంట పడతామని అన్నారు. లక్షల ఎకరాల్లో పంటలు ఎండిపోయినా ఈ ప్రభుత్వానికి చీమ కుట్టినట్లు కూడా లేదన్నారు. '200 మంది ఆత్మహత్య చేసుకుంటే కాంగ్రెస్ నేతలకు పరామర్శించడానికి సమయం లేదు. కేసీఆర్ హయాంలో పుట్ల కొద్దీ ధాన్యం పండితే.. కాంగ్రెస్ హయాంలో పుట్టెడు కష్టాలు ఎదురవుతున్నాయన్నారు. రైతులకు రుణమాఫీ చేయలేదు. ఎకరానికి రూ.15 వేల ఆర్థిక సాయం చేయలేదు. పంటకు మద్దతు ధర ఇవ్వలేదు. కాంగ్రెస్ వంద రోజుల పాలనలో ఒక్క హామీ నెరవేర్చలేదు. కేంద్రంలో ఉన్న బీజేపీకి చిత్తశుద్ధి ఉంటే రైతులకు సహాయం చేయాలి. కేసీఆర్ కాలు పెట్టగానే బీజేపీ కళ్లు తెరిచి దీక్షలు చేస్తున్నారు. పంట ఎండిపోయిన రైతులకు వెంటనే ఎకరానికి రూ.25 వేల నష్ట పరిహారం ఇవ్వాలి. కాంగ్రెస్ నేతలు చిల్లర, బోగస్ మాటలు పక్కన పెట్టి రైతుల్ని ఆదుకోవాలి.' అని డిమాండ్ చేశారు.

## తెలంగాణలో వ్యవసాయ సంక్షోభం





**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**

తెలంగాణలో వ్యవసాయ సంక్షోభం నెలకొందని.. ఇది బాధాకరమైన పరిస్థితి అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన నాలుగు నెలల్లోనే రైతులకు ఇలాంటి దుస్థితి రావడానికి సీఎం రేవంత్ రెడ్డి సర్కారే అని కేటీఆర్ నిప్పులు చెరిగారు. రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో నిర్వహించిన రైతుదీక్షలో కేటీఆర్ పాల్గొని ప్రసంగించారు. ఎర్రటి ఎండల్లో కేసీఆర్ రైతుల దగ్గరికి వెళ్లి భరోసా ఇచ్చారు. కేసీఆర్ బాటలో బీఆర్ఎస్ శ్రేణులు నేడు దీక్షలు చేస్తున్నారు. కాంగ్రెస్ హామీలు నమ్మి ప్రజలు మోసపోయారు. పాలిచ్చే బర్రెను పంపించి దున్నపోతును తెచ్చుకున్నామని ప్రజలు ఆవేదన చెందుతున్నారు. ఎలక్షన్ కోడ్ వచ్చిందని సీఎం, మంత్రులు చావుకబురు చెబుతున్నారు. పాలన తన చేతుల్లో లేదని సీఎం రేవంత్ అనడం సిగ్గు చేటు. రేవంత్‌కు చిత్తశుద్ధి ఉంటే రైతులు ముందుకు రావాలి. పంటలకు బోనస్ ఇస్తామని ఈసీకి రేవంత్ లేఖ రాయాలి. మేం కూడా మద్దతిస్తాం.. మీ తీరుగా ఎక్కడా అడ్డుకోం. పంటలకు క్వింటాల్‌కు రూ. 500 బోనస్ ఇవ్వాలి అని కేటీఆర్ డిమాండ్ చేశారు.

### రైతు బంధు కోసం పెట్టిన డబ్బులు ఎక్కడ..?

మంత్రులకు తెలివుందా.. లేదా..? వర్షాలు ఎక్కువ పడి పంటలు మునిగిపోయాయని మంత్రి శ్రీధర్ బాబు గగ్గోలు పెడుతున్నారు. ఇప్పుడు వర్షాలు పడ లేదని శ్రీధర్ బాబు అంటున్నారు. ఎన్నికల ముందు రైతుబంధు కోసం రూ. 7 వేల కోట్లు సిద్ధంగా పెట్టాం. రైతుబంధు ఇవ్వొద్దని గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ఆపింది. రైతు బంధు కోసం పెట్టిన డబ్బులు ఏమయ్యాయో చెప్పాలి. తెలంగాణకు నీళ్లు రావాలంటే ఎత్తిపోతలే మార్గం. అందుకే.. కాళేశ్వరం ప్రాజెక్టులో అన్నారం, సుందిళ్ల, ఎల్లంపల్లి బ్యారేజీలు నిర్మించాం. భారీ మోటార్లు పెట్టి గోదావరి నీళ్లు ఎత్తిపోశాం. ఇవాళ కూడా గోదావరిలో 2 వేల క్యూసెక్కుల నీళ్లు పోతున్నాయ్. ఎర్రటి ఎండల్లో కూడా చెరువులు మత్తళ్లు దుంకినయ్. ఇది కాలం తెచ్చిన కరువు కాదు.. కాంగ్రెస్ తెచ్చిన కరువు. 300 పిల్లర్లు ఉన్న బ్యారేజీలో 2 పిల్లర్లు కుంగినయ్. కేసీఆర్‌ను బద్నాం చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం కుట్రలు చేస్తుంది. కాళేశ్వరం ప్రాజెక్టు మొత్తం కొట్టుకుపోయిందని దుష్ప్రచారం చేస్తున్నారు. యూట్యూబ్‌లో వచ్చే తప్పుడు వార్తలు చూసి ఆగం కావొద్దు. కేసీఆర్ వస్తున్నారని అన్నారం, సుందిళ్ల నీళ్లు వదిలారు. హరీశ్‌రావు హెచ్చరిస్తే కూడవెల్లి వాగుకు నీళ్లు ఇచ్చారు. ఇన్నాళ్లు నీళ్లు ఉన్నా కూడా ఇవ్వలేదని అర్థమైంది కదా..! అని కేటీఆర్ పేర్కొన్నారు.

### రేవంత్ మొగోడైతే రూ. 2 లక్షల రుణమాఫీ చేయాలి

ప్రతి కొనుగోలు కేంద్రానికి వెళ్లి రూ. 500 బోనస్‌పై నిలదీద్దాం. ఎలక్షన్ కోడ్ ఉందంటే అయిపోయినంక ఇస్తామని రేవంత్ మాటివ్వాలి. కాంగ్రెస్ ఇచ్చిన 420 హామీలను ప్రజలకు వివరించాలి. ప్రభుత్వాన్ని కూలగొడుతామని రేవంత్ రెడ్డి ఆగమాగం అవుతున్నాడు. రేవంత్ మొగోడైతే రూ. 2 లక్షల రుణమాఫీ చేయాలి. రూ. 500 బోనస్ ఇవ్వాలి. ఆసరా పెన్షన్ రూ. 4 వేలు ఇవ్వాలి. ఆడబిడ్డలకు నెలకు రూ. 2,500 ఇవ్వాలని కేటీఆర్ డిమాండ్ చేశారు.

### మోసపూరిత హామీలతో కాంగ్రెస్ అధికారంలోకి

కాంగ్రెస్ మోసపూరిత హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చింది. డిసెంబర్ 9న రూ. 2 లక్షల రుణమాఫీ చేస్తామని మోసం చేశారు. రుణమాఫీని సీరియస్‌గా తీసుకోవద్దని రేవంత్ అంటున్నారు. రైతుబంధు రూ. 15 వేలు ఇస్తామని కాంగ్రెస్ మోసం చేసింది. వరికి క్వింటాల్‌కు రూ. 500 బోనస్ ఇస్తామని ఇవ్వడం లేదు. రుణమాఫీ అయినోళ్లు, బోనస్ వచ్చినోళ్లు కాంగ్రెస్‌కు ఓటు వేయండి. కాంగ్రెస్ మోసాలు ప్రజలకు అర్థమయ్యేలా చెప్పాలి. కృష్ణానది ప్రాంతంలో కూడా కరువు పరిస్థితులు వచ్చాయి. సాగర్‌లో నీళ్లున్నా కూడా పంటలకు నీళ్లు ఇవ్వలేదు. మిషన్ భగీరథ అప్పగించినా నీళ్లిచ్చే తెలివి కాంగ్రెస్‌కు లేదు. వండిన అన్నం వడ్డించే తెలివి కూడా కాంగ్రెస్ ప్రభుత్వానికి లేదని కేటీఆర్ ధ్వజమెత్తారు.



## కంటోన్మెంట్ భరిలో వర్రి విజయ్ కుమార్..

**ఎంపీ అభ్యర్థి ఈటలతో కలిసి ప్రచారం..**

**విశాలభారతి, కంటోన్మెంట్:**

కంటోన్మెంట్ లో భారతీయ జనతా పార్టీ నుండి టిక్కెట్ ఆశిస్తున్నట్లు వర్రి విజయ్ కుమార్ తులసీరామ్ వివరించారు. సాధారణ ఎన్నికల్లో తాను పోటీలో నిలిచినా రాష్ట్ర బీజేపీ నాయకత్వం మరో అభ్యర్థికి వరించిన విషయం తెలిసే కాగా తాజాగా కంటోన్మెంట్ నియోజిక వర్గంలో ఉప ఎన్నికలు రావడంతో మరోసారి వర్రి విజయ్ కుమార్ తులసీరామ్ తెరమీదకు వచ్చారు. బీజేపీ పార్టీ నుండి పోటీ చేసి ఓటమి చవిచూసిన శ్రీగణేష్ పార్టీ మారడంతో బీజేపీ నుండి అభ్యర్థులు ఎవ్వరా అన్నది, ఓటర్లలో ప్రశ్న ఉంది..దీనితో చాపకింద నీరు వర్రి తన పనితాను చేసుకుంటు పోతున్నారు. తాజాగా బీజేపీ మల్కాజిరిగి అభ్యర్థి ఈటల రాజేందర్ తో కలిసి ఎన్నికల ప్రచారంలో ముందుకు సాగుతున్నారు.

## జైలుకు పోతా.. కానీ పార్టీ మారను

- హామీలు అమలుచేయమంటే కేసులు పెడతారా?
- నాలుగుసార్లు చిత్తుగా ఓడిన కడియం నా గురించి మాట్లాడటమా?
- కడియం కావ్య చిత్తుచిత్తుగా ఓడిపోబోతున్నది
- మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు



**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**

పాలకుర్తి రైతు దీక్ష కార్యక్రమంలో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు సంచలన వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం తనపై కుట్రలు చేస్తుందని పేర్కొన్నారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో తనను ఇరికించి జైలుకు పంపే ప్రయత్నం చేస్తున్నారు. తాను జైలుకు పోతే పోతా.. కానీ పార్టీని మారే ప్రసక్తే లేదని ఎర్రబెల్లి తేల్చిచెప్పారు. హామీల అమలు అడిగితే కేసులతో భయపెడుతున్నారని మండిపడ్డారు గతంలో రైతుల కోసం మూడు సార్లు పోలీసులతో దెబ్బలు తిన్నాను. జైలుకు పోయాను అని ఆయన గుర్తు చేశారు. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో తనకు ఎలాంటి సంబంధం లేదు. పదవుల కోసం పార్టీలు మారిన వ్యక్తి.. నాలుగు సార్లు చిత్తుచిత్తుగా ఓడిన కడియం శ్రీహరి తనపై విమర్శలు చేయడం సరికాదు. తన 40 ఏండ్ల రాజకీయ అనుభవంతో చెబుతున్నా.. కడియం కావ్య చిత్తుచిత్తుగా ఓడబోతుందన్నారు. బీఆర్ఎస్ పార్టీని టీఆర్ఎస్‌గా మార్చే ఆలోచన చేస్తున్నామని ఎర్రబెల్లి దయాకర్ రావు తెలిపారు.

## సీబీఐ విచారణపై కోర్టుకు కవిత

- రౌస్ అవెన్యూ కోర్టులో పిటిషన్
- సీబీఐ దరఖాస్తును అందించలేదని వెల్లడి

**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**

ఢిల్లీ లిక్కర్ స్కాం కేసులో రోజుకో సంచలనాలు నమోదవుతున్నాయి. ఇప్పటికే ఈ కేసులో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత, ఢిల్లీ సీఎం కేజ్రీవాల్ తీహార్ జైలులో ఉన్నారు. తాజాగా, కవితను ప్రశ్నించేందుకు అనుమతివ్వాలని సీబీఐ ప్రత్యేక కోర్టులో శుక్రవారం పిటిషన్ వేయగా.. అందుకు అనుమతించింది. ఈ క్రమంలో కవిత దీనిపై రౌస్ అవెన్యూ కోర్టును ఆశ్రయించారు. లిక్కర్ కేసులో సీబీఐ విచారణకు అనుమతించడాన్ని వ్యతిరేకిస్తూ ఆమె కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. జ్యుడీషియల్ కస్టడీలో ఉన్న కవితను ప్రశ్నించేందుకు సీబీఐకు అనుమతిచ్చిన ప్రత్యేక కోర్టు ఉత్తర్వులను రౌస్ అవెన్యూ కోర్టులో ఆమె తరఫు న్యాయవాది నితీష్ రాణా ప్రస్తావించారు. సీబీఐ దరఖాస్తును తమకు అందించలేదని.. కవితను సీబీఐ ప్రశ్నించే అంశంపై విచారణ చేపట్టాలని కోరారు. కవిత పిటిషన్ పై ఎప్పుడు విచారణ జరుపుతారో శనివారం చెప్పాలని విజ్ఞప్తి చేశారు. దీనిపై కౌంటర్ దాఖలుకు సీబీఐ సమయం కోరగా.. కోర్టు అందుకు అంగీకరించింది. తదుపరి విచారణను ఈ నెల 10కి వాయిదా వేసింది. ఆ రోజు దీనిపై విచారిస్తామని న్యాయమూర్తి తెలిపారు.



విశాల భారతి Real Talk
రియల్ టాక్
REAL TALK
www.vishalabharati.com
epaper:vishalabharati.com
vishalabharathi Telugu Daily


# నార్త్ డల్... సౌత్ ఫుల్

- దేశవ్యాప్తంగా వైవిధ్యమైనరీతిలో రియల్ ఎస్టేట్ ట్రెండ్
- నార్త్ ఇండియాలో గణనీయంగా పడిపోయిన కొత్త ప్రాజెక్టుల ఆవిష్కరణ
- సౌతిండియాలో జోరుగా క్రయవిక్రయాలు, కొత్త ప్రాజెక్టుల లాంచింగ్‌లు



**విశాలభారతి, హైదరాబాద్ :**

ఎలక్షన్ ఈయర్ కావడంతో దేశవ్యాప్తంగా రియల్ ఎస్టేట్ రంగం వైవిధ్యమైన పరిస్థితులు నెలకొన్నాయి. గడిచిన మూడునెలల కాలంగా నార్త్ ఇండియాలోని అన్ని మెట్రో నగరాల్లో కొత్త ప్రాజెక్టులు ఆవిష్కరణలు, ప్రాజెక్టులలో క్రయవిక్రయాలు నేలచూపులు చూస్తున్నాయి. అదే సందర్భంలో సౌతిండియాలోని ప్రధాన మెట్రో నగరాల్లో కొత్త ప్రాజెక్టుల లాంఛింగ్‌లూ, రెసిడెన్షియల్ ప్రాజెక్టుల క్రయవిక్రయాలతో దూసుకు ఈ తరహా డౌన్ ట్రెండ్ ప్రతి ఎన్నికల ముందు షరా మామూలే అయినా... ఎన్నికలు ముగిసిన మూడు, ఆరు నెలల కాల వ్యవధిలోనే మార్కెట్‌లో నెలకొని ఉన్న స్తబ్ధత తొలగి కొత్త ప్రాజెక్టుల ప్రారంభోత్సవాలు, రెసిడెన్షియల్, కమర్షియల్ ప్రాజెక్టుల ఆవిష్కరణలు జోరందుకుంటున్నాయని నిపుణులు చెబుతున్నారు. తాజాగా వెల్లడైన పలు ఆధ్యయనాల ప్రకారం దేశంలోని రియాలిటీ రంగంలో ఉన్న పరిస్థితులు, హైదరాబాద్ కేంద్రంగా విస్తరిస్తున్న మార్కెట్ పరిధిపై రియల్ టాక్ ప్రత్యేక కథనం.

దేశవ్యాప్తంగా పార్లమెంటరీ ఎన్నికల వేడి రాజుకున్నది. పలు దఫాలుగా జరిగే ఈ ఎన్నికలకు ఇప్పటికే నోటిఫికేషన్ విడుదల కాగా మరో 45 రోజుల వ్యవధిలో కొత్త ప్రభుత్వాలు కొలువు దీరనున్నాయి. అయితే తెలంగాణలో గడిచిన ఆరు నెలలుగా ఎన్నికల మూడ్ కొనసాగుతుండగా... తాజాగా వచ్చిన పార్లమెంటరీ ఎన్నికలతో రియల్ ఎస్టేట్ రంగంపై ఈ ప్రభావం స్పష్టంగా కనిపిస్తున్నది. కొత్త ప్రాజెక్టులను ప్రారంభించే బిల్డర్లు మరింత కాలంపాటు వేచి చూసేందుకు ప్రాధాన్యతనిస్తున్నారు. దీంతో కొత్త ప్రాజెక్టుల ఆవిష్కరణలు గణనీయంగా తగ్గినట్లుగా తాజాగా వెల్లడైన రియల్ ఎస్టేట్ నివేదికలు స్పష్టం చేస్తున్నాయి.

జనవరిమార్చి త్రైమాసికంలో రికార్డు స్థాయిలో గృహ విక్రయాలు జరిగినప్పటికీ, భారతదేశంలోని చాలా కీలకమైన నివాస రియల్ ఎస్టేట్ మార్కెట్‌లలో కొత్త లాంచ్‌లు పడిపోయాయి. అనరాక్ రీసెర్చ్ తాజా నివేదిక ప్రకారం ముంబై మెట్రో రీజియన్ (MMR), ఢిల్లీఎన్సీఆర్, పుణే, కోల్‌కతా వంటి ప్రముఖ నగరాల్లో న్యూ ప్రాజెక్టుల లాంచింగ్స్ క్షీణించినట్లుగా చెబుతుంది. అయితే ఈ ప్రభావం నార్త్ ఇండియాకే పరిమితం కాగా, దక్షిణాధిలో ఉన్న ప్రధాన నగరాల్లో రియల్ ట్రెండ్ కొనసాగుతున్నట్లుగా ఆ నివేదిక పేర్కొంది. బెంగళూరు, చెన్నయ్, హైదరాబాద్ వంటి నగరాల్లో కొత్త ప్రాజెక్టుల ఆవిష్కరణలో గణనీయమైన వృద్ధి నమోదైనట్లుగా పేర్కొంది.

## లాంచింగ్‌లు ఇలా...

దేశంలో రెసిడెన్షియల్ రియల్ ఎస్టేట్ మార్కెట్‌కు ముంబై రీజియన్ కేంద్రంగా ఉంది. కానీ 2024లో తొలి త్రైమాసికం కొత్త ప్రాజెక్టుల లాంచ్‌లలో 9శాతం క్షీణించింది. గతేడాదితో పోల్చితే 4వేలకు పైగా తగ్గినట్లుగా తేలింది. అదేవిధంగా ఢిల్లీఎన్‌సీఆర్‌లోనూ ఈ తరహా డౌన్ ట్రెండ్ కొనసాగుతున్నది. దేశ రాజధాని ప్రాంతంలో కొత్త లాంచ్‌లు ఏడాది కాలంలోనే 42% మేర క్షీణించాయి గతేడాదిలో 12450 యూనిట్లను ఆవిష్కరించగా, ఈ సారి 7,270 యూనిట్లకే పరిమితమైంది. కోల్‌కతా, పుణే నగరాల్లోనూ తొలి త్రైమాసిక ఫలితాలతో పోలిస్తే... వరుసగా 27% మరియు 3% తగ్గింది. అదే హైదరాబాద్ నగరంలో 57శాతానికి పైగా కొత్త ప్రాజెక్టులు పెరిగాయి. గతేడాదిలో 14620 యూనిట్లను బిల్డర్లు ఆవిష్కరించగా... ఈ ఏడాది తొలి మూడు నెల్లో 22,960 యూనిట్లను ఆవిష్కరించారు. బెంగళూరులోనూ ముందు సంవత్సరం తొలి త్రైమాసికంతో పోలిస్తే 22% పెరగగా, చెన్నైలో కొత్త లాంచ్‌లు 14% మేర పెరిగాయి. మొత్తంమీద ప్రధానమైన నగరాల్లో ఈ ఏడాది తొలి త్రైమాసిక ఫలితాల ప్రకారం 110,865 యూనిట్ల కొత్త లాంచ్‌లు నమోదులు జరిగాయి. తొలి త్రైమాసికంలో కొత్త లాంచ్‌లు 1 లక్ష మార్కు కంటే ఎక్కువగా ఉన్నప్పటికీ, టాప్ 7 నగరాల్లో ఇన్వెంటరీ కూడా ఏటా 7% మేర తగ్గిందని తేలింది. ప్రదాన నగరాల్లో అమ్ముడు పోని యూనిట్ల సంఖ్య పడిపోతుండగా... రియల్ ఎస్టేట్ రంగానికి సానుకూలమైన అంశం. అయితే దేశంలోని అన్ని మెట్రో నగరాల కంటే ఢిల్లీలోనే అమ్ముడుపోని యూనిట్ల సంఖ్య తక్కువగా ఉండటం ఆసక్తిగా మారింది.

## నార్త్ ఢల్... సౌత్ ఫుల్

గడిచిన రెండున్నరేళ్ల కాలంగా రియల్ ఎస్టేట్ రంగంలో ఉత్తరాది మెట్రో నగరాలకు దక్షిణ భారతంలో ఉన్న మెట్రో నగరాలు గట్టి పోటీనిస్తున్నాయి. సాధారణ రెసిడెన్షియల్ ప్రాజెక్టుల నుంచి మొదలుకుంటే ఆఫీస్ స్పేస్, కమర్షియల్ స్పేస్, హైరైజ్ ప్రాజెక్టుల ఆవిష్కరణలు, అమ్మకాలు జోరుగా సాగుతున్నాయి. ముఖ్యంగా హైదరాబాద్ కేంద్రంగా బెంగుళూరు నగరానికి మించి రియల్ ఎస్టేట్ రంగంలో వృద్ధి నమోదు అవుతుంది. దీనికి ప్రధాన కారణాలు హైదరాబాద్ కేంద్రంగా విస్తరిస్తున్న పెట్టుబడులు, భూముల లభ్యత, అందుబాటులో ఉండే భూముల ధరలే ప్రధాన కారణాలుగా చెబుతున్నారు. మెరుగైన మౌలిక వసతులు కూడా రియల్ ఎస్టేట్ రంగంపై అత్యంత ప్రభావం చూపుతుందని నిపుణులు పేర్కొంటున్నారు. ఈ క్రమంలో దక్షిణాది రియల్ ఎస్టేట్ మార్కెట్‌లో హైదరాబాద్ రాణిస్తుందని అంటున్నారు. దీంతోనే గడిచిన ఆరు నెలలుగా రాష్ట్రంలో ఎన్నికల హడావుడి నెలకొని ఉన్నా... మార్కెట్‌లో క్రయవిక్రయాలు ఏమాత్రం తగ్గలేదని స్పష్టం చేస్తున్నారు. ప్రస్తుతం దేశవ్యాప్తంగా ఉన్న ప్రధాన నగరాల్లో ఎన్నికల హడావుడి కారణంగా కొంత స్తబ్ధుగా ఉన్నా... మూడు నుంచి ఆరు నెలల కాల వ్యవధిలో ఊహకందని రీతిలో రియల్ ఎస్టేట్ రంగం పుంజుకుంటుందని చెబుతున్నారు.





## శివారు జిల్లాలే టాప్...

రెసిడెన్షియల్ ప్రాజెక్టుల క్రయవిక్రయాల్లో గ్రేటర్ చుట్టూ విస్తరించిన మేడ్చల్, రంగారెడ్డి, సంగారెడ్డి జిల్లాలే కీలకం. ఈ నాలుగు జిల్లాలే ప్రైమరీ, సెకండరీ సెగ్మెంట్ గృహ క్రయవిక్రయాలను శాసిస్తాయి. రిజిస్ట్రేషన్ గణాంకాల ప్రకారం గతేడాది కాలంలో 14శాతం మేర క్రయవిక్రయాలు పెరిగినట్లుగా నైట్ ఫ్రాంక్ విశ్లేషణలో తేలింది. జనవరి 2024లో రిజిస్టర్ చేయబడిన ప్రాపర్టీలు 1,000 - 2,000 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఉండే ప్రాజెక్టుల రిజిస్ట్రేషన్లు 71శాతం మేర జరిగాయి. ఇక 1,000 చదరపు అడుగుల కంటే తక్కువగా ఉండే ప్రాజెక్టులకు డిమాండ్ సాధారణంగా ఉంది. ఈ ఏడాది జనవరిలో జరిగిన రిజిస్ట్రేషన్లలో 43%తో రంగారెడ్డి జిల్లా ముందు వరుసలో నిలిచింది. ఆ తర్వాతి స్థానాల్లో మేడ్చల్-మల్కాజిగిరి 42%తో రెండవ స్థానంలో హైదరాబాద్ జిల్లా వాటా 15%తో చివరి స్థానంలో నిలిచింది. "హైదరాబాద్ రెసిడెన్షియల్ మార్కెట్ సానుకూల పలితాలతో కొత్త ఏడాదిని ప్రారంభించింది. ప్రాపర్టీ రిజిస్ట్రేషన్ క్రమంగా ఊపందుకోవడం, ఏడాది ఆరంభంలోనే హై ఎండ్ ప్రాజెక్టుల క్రయవిక్రయాల్లో గణనీయమైన పెరుగుదల ఉండటంతో హైదరాబాద్ కేంద్రంగా రియల్ ఎస్టేట్ రంగానికి రానున్న రోజులు మరింత అనుకూలంగా ఉంటుందని నైట్ ఫ్రాంక్ ఇండియా చైర్మన్ శిశిర్ అన్నారు. మొత్తానికి హీటెక్కించే ఎన్నికల సమయంలోనూ రియల్ ఎస్టేట్ రంగంలో స్థిరమైన క్రయవిక్రయాలతో దక్షిణాది రాష్ట్రాల నుంచి హైదరాబాద్ దూసుకుపోతుంది.




# జన జాతర సభకు తరలిన కాంగ్రెస్ నేతలు

**మందమర్రి టౌన్, విశాల భారతి:**కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో తుక్కుగూడలో నిర్వహిస్తున్న జన జాతర భారీ బహిరంగ సభకు స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి ఆధ్వర్యంలో మండలం, పట్టణానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నేతలు పెద్ద ఎత్తున తుక్కుగూడ కు తరలి వెళ్లారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు నోముల ఉపేందర్ గౌడ్, సీనియర్ నాయకుడు సోత్కు సుదర్శన్ లు మాట్లాడుతూ తుక్కుగూడ జనజాతర బహిరంగ సభలో ఎంపీ ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో విడుదల చేయడం జరుగుతుందన్నారు. రాష్ట్రంలో అధికారం చేపట్టిన రేవంత్ రెడ్డి సారథ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలు వచ్చిన హామీ మేరకు ఇప్పటికే ఆరు గ్యారెంటీల పథకాలను అమలులోకి తెచ్చిందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ మాట ఇస్తే మాటకు కట్టుబడి ఉండి, ప్రజలకు అందుబాటులో ఉండి, ప్రజా సమస్యలు తీరుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బానోతు నీలయ్య, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గందె రాంచందర్, పట్టణ మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు గడ్డం రజిని, మహిళా నాయకురాలు నుగూరి రాధ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం వరికి బోనస్ ఇవ్వాలి

- రైతులకు ఎకరానికి 25వేలు నష్ట పరిహారం చెల్లించాలి
- ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి




**బాల్కొండ, విశాల భారతి:** రాష్ట్ర ప్రభుత్వం వరికి క్వింటాలుకు అదనంగా రూ.500 బోనస్ ఇవ్వాలి, అలాగే వడగండ్ల వానతో పంట నష్టపోయిన రైతులకు ఎకరానికి 25వేల నష్ట పరిహారం చెల్లించాలని మాజీ మంత్రి, ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి డిమాండ్ చేశారు. శనివారం బాల్కొండ నియోజకవర్గం వేల్పూర్ X రోడ్ వద్ద బాల్కొండ, వేల్పూర్, మెండోరా,ముప్కాల్ మండలాల రైతులు,నాయకులు, కార్యకర్తలతో కలిసి బీఆర్ఎస్ పార్టీ నిర్వహించిన రైతుల కోసం పోరుబాట కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు అన్ని నెరవేర్చాలని అన్నారు. వరి క్వింటాలుకు అదనంగా బోనస్,రైతు రుణమాఫీ, రైతు భరోసా అమలు పరచాలని తెలిపారు. అప్పటి పిసిసి అధ్యక్షుడు, ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు ఖర్గే సాక్షిగా అప్పటి సీఎల్పీ లీడర్, ప్రస్తుత డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క ఎంఎస్పి ధర కంటే అదనంగా క్వింటాలుకు 500 బోనస్ ఇస్తామని అన్నారు. మీకు మీరుగా ఇచ్చిన 100 రోజుల గడువు పూర్తి అయ్యి 120 రోజులు గడిచింది. హామీలు అమలు చెయ్యండి,లేదంటే హామీలు అమలు అయ్యే వరకు మీ వెంట పడుతాం,ప్రజల తరపున పోరాడుతామని అన్నారు. ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేసే వరకు ప్రజల తరపున పోరాడుతూ ఉంటాను అని అన్నారు. ఈ కార్యక్రమంలో వేల్పూర్, బాల్కొండ, మెండోరా, ముప్కాల్ మండలాల రైతులు, నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.



# తిరుమల శ్రీవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే జీఎంఆర్

**పటాన్ చెరు,విశాలభారతి:** తిరుమల శ్రీవారిని పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి దర్శించుకున్నారు. శనివారం ఉదయం స్వామివారి సుప్రభాత సేవలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వెంకటేశ్వర స్వామి ఆశీస్సులతో పటాన్ చెరు ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి వెంట ఆయన సోదరుడు గూడెం మధుసూదన్ రెడ్డి, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# అదనపు సెక్షన్లు మంజూరు చేయండి

- ఎంపీ అర్వింద్



**బాల్కొండ, విశాల భారతి:** నిజామాబాద్ కేంద్రీయ విద్యాలయ భవన నిర్మాణాన్ని ఇటీవలే ప్రధానమంత్రి నరేంద్ర మోడీ వర్చువల్ పద్ధతిన ప్రారంభించిన సంగతి తెలిసిందే. గత కొన్నేళ్లుగా నాగారంలోని డైట్ కళాశాలలో తాత్కాలికంగా కొనసాగుతున్న నిజామాబాద్ కేంద్రీయ విద్యాలయం, భవన నిర్మాణ పనులు పూర్తి చేసుకోవడంతో ఏప్రిల్ ఒకటి నుండి కొత్త భవనంలోకి మారిందని,ప్రస్తుతం ఉన్న తరగతులకు ఒక సెక్షన్ మాత్రమే ఉందని,కావున రెండో సెక్షన్ మంజూరు చేసినచో మరింత మంది విద్యార్థులకు ఈ ప్రతిష్టాత్మక విద్యాసంస్థలో విద్యనభ్యసించే అవకాశం ఉంటుందని, పేరెంట్స్ కమిటీ ఎంపీ అర్వింద్ ని కోరారు. ఈ విషయంపై నిజామాబాద్ పార్లమెంట్ సభ్యుడు అర్వింద్ తక్షణమే స్పందించి కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ కి లేఖ రాశారు. ఈ లేఖలో పలు విషయాలను ఆయన ప్రస్తావిస్తూ,ఇటీవలే ఈ కేంద్రీయ విద్యాలయం అన్ని హంగులతో ఉన్న కొత్త భవనంలోనికి మారిందని,పూర్తి స్థాయిలో మౌలిక సదుపాయాలు, తరగతుల గదులు అందుబాటులో ఉన్నాయన్నారు. నిజామాబాద్ కేంద్రీయ విద్యాలయ భవన నిర్మాణం పూర్తయి,అదనపు సెక్షన్ల మంజూరుకు అన్ని అర్హతలు కలిగి ఉందని, కావున రెండో సెక్షన్ నడుపుటకు త్వరితగతిన అధికారులకు ఆదేశాలు ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని ఆయన లేఖలో కోరారు.



# ఘనంగా బీజేపీ ఆవిర్భావ దినోత్సవం

- మరోసారి బీజేపీదే అధికారమని ధీమా

**ఇబ్రహీంపట్నం, విశాలభారతి:**మోదీ పాలనలో దేశంలో బీజేపీ తిరుగులేని శక్తిగా అవతరించిందని, మరోసారి అధికారం చేపట్టడం ఖాయమని ఆ పార్టీ నేతలు ధీమా వ్యక్తం చేశారు. తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధి రాగన్నగూడలో బీజేపీ ఆవిర్భావ వేడుకలు ఘనంగా నిర్వహించారు. భారతీయ జనతా పార్టీ మున్సిపాలిటీ ప్రధాన కార్యదర్శి మాదు శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో రాంచందర్ రాజు చేతుల మీదుగా పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ దేశ ప్రజలంతా ఇష్టపడే పార్టీగా ప్రస్తుతం బీజేపీ మారిందని కొనియాడారు. ప్రజలు మరోసారి కాషాయ పార్టీకి పట్టం కట్టడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. అవినీతి, మతతత్వ ఓటు బ్యాంకు రాజకీయాల సంస్కృతి నుంచి దేశాన్ని బీజేపీ విముక్తి చేసిందన్నారు. మోదీ నేతృత్వంలో నేడు దేశంలో స్వచ్ఛమైన, పారదర్శకమైన పాలన ప్రజలకు అందుతోందని అన్నారు. పేదలకు సంక్షేమ ఫలాలు అందుతున్నాయని, అందుకే మరోసారి బీజేపీకి ప్రజలు పట్టంకట్టడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ ఎస్సీ మోర్చా ఉపాధ్యక్షుడు దార వెంకటేష్, సీనియర్ నాయకులు కామిశెట్టి వెంకటేష్, నందగిరి సురేష్, నాగం శ్రీరాంరెడ్డి, నాగం విష్ణువర్ధన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# సీనియర్ సిటిజన్ సర్వసభ్య సమావేశం..

- నూతన కమిటీని శాలువాలతో సన్మానించిన మేయర్ జక్క వెంకట్ రెడ్డి.

**మేడిపల్లి,విశాలభారతి:** పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 20వ డివిజన్ నందు తెలంగాణ ఆల్ సీనియర్ సిటీజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు జె లక్ష్మా రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో ముఖ్యఅతిథిగా మేయర్ జక్క వెంకట్ రెడ్డి, కార్పొరేటర్ కౌడే పోచయ్య పాల్గొని నూతన కమిటీ సభ్యులకు షాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు లేతాకుల రఘుపతిరెడ్డి, ఏనుగు మనోరంజన్ రెడ్డి, అసోసియేషన్ ఉపాధ్యక్షులు వి.చంద్ర శేకర్, ఆనందరావు,ప్రధాన కార్యదర్శి ఎం. లక్ష్మా రెడ్డి, సంయుక్త కార్యదర్శి మురళీకృష్ణ,పంతులు బిక్షపహతి,కోశాధికారి జి.హరినాథ్, గేమ్స్ సెక్రటరీ కిరణ్ బాబు, సాంస్కృతిక కార్యదర్శి సూర్య నారాయణ్, కార్యనిర్వాహక కార్యదర్శి మనోహర్ రెడ్డి, సలహాదారు కార్యదర్శి రామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా బీజేపి ఆవిర్భావ దినోత్సవం

- జెండా ఆవిష్కరించిన ఈర్ల రాజు

**పటాన్ చెరు,విశాలభారతి :**అమీన్ పూర్ బిజెపి మండల శాఖ ఆధ్వర్యంలో ఆ పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. అమీన్ పూర్ మండలం పటేల్ గూడ గ్రామపంచాయతీ ఇందిరమ్మ కాలనీలోని బిజెపి పార్టీ ఆఫీస్ ఆవరణలో 44వ భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మండల అధ్యక్షులు ఈర్ల రాజు ముదిరాజ్ జెండా ఆవిష్కరించారు. జిల్లా పార్టీ ఆదేశాల మేరకు టిఫిన్ బైటక్ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు అంకగళ్ల సహదేవ్, జిల్లా నాయకులు అంజిరెడ్డి, శ్రీహరి, ఆంజనేయులు గౌడ్, ఇందిరమ్మ కాలనీ వార్డు నెంబర్ చంద్రకళరాజు, అనూష, మండల ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్, మండల యువమోర్చా అధ్యక్షులు మణికంఠ చారి, మండలంలోని 19 బూతుల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు.



# లంచం తీసుకుంటూ ఏసీబీ వలలో చిక్కిన ఎస్ఐ రంజిత్ కుమార్, రైటర్ విక్రమ్

**శేరిలింగంపల్లి,విశాలభారతి:** న్యాయం చేయాలని పోలీస్ స్టేషన్ కు వచ్చిన బాధితుడి వద్ద లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులలు రెడ్ హ్యాండెడ్ గా చిక్కిన సంఘటన మాదాపూర్ పోలీస్ స్టేషన్ లో జరిగింది. మాదాపూర్ పోలీస్ స్టేషన్ పై ఏసీబీ అధికారులు ఆకస్మికంగా దాడులు నిర్వహించగా ఎస్ఐ రంజిత్ రెడ్ హ్యాండెడ్ గా రూ. 20 వేలు లంచం తీసుకుంటడగా ఏసీబీ అధికారులకు చిక్కారు. అలాగే రైటర్ విక్రమ్ ను కూడా ఏసీబీ అదుపులోకి తీసుకొని విచారించారు. న్యాయం తమకు అన్యాయం జరిగిందని, న్యాయం న్యాయం చేయాలంటూ పోలీసు స్టేషన్ కు వచ్చిన బాధితుడి నుండి లంచం తీసుకుంటూ అవినీతి నిరోధక శాఖ అధికారులకు ఏ ఎస్సై రెడ్ హ్యాండెడ్ గా పట్టుబడ్డాడు. మాదాపూర్ పోలీస్ స్టేషన్లో ఓ సెక్టార్ ఎస్సైగా పనిచేస్తున్న రంజిత్ వద్దకు ఓ బాధితుడు ఇటీవల తనకు న్యాయం చేయాలంటూ వచ్చాడు. అయితే కొంత మొత్తంలో డబ్బులు ఇస్తేనే పని జరుగుతుందని తెలియజేశాడు. అప్పటికే కొంత మొత్తంలో డబ్బులు ముట్ట చెప్పిన బాధితుడు శనివారం మిగతా డబ్బులను ఎస్సై రంజిత్ సూచనల మేరకు రైటర్ విక్రమ్ కు ఇస్తుండగా అవినీతి నిరోధక శాఖ అధికారులు రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. మాదాపూర్ పోలీస్ స్టేషన్ లో ఎస్సై రంజిత్, రైటర్ విక్రమ్ ను ఏసీబీ అధికారులు విచారిస్తున్నట్లు ఏసీబీ డీఎస్పీ ఆనంద్ తెలిపారు.

# జన జాతరకు భారీగా తరలిన కాంగ్రెస్ శ్రేణులు

- జెండా ఊపి ర్యాలీ ప్రారంభించిన కాట శ్రీనివాస్ గౌడ్, నీలం మధు



**పటాన్ చెరు,విశాలభారతి**:పార్లమెంటు ఎన్నికల నేపథ్యంలో తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ శనివారం తుక్కుగూడలో పెద్ద ఎత్తున నిర్వహించిన జన జాతర బహిరంగ సభకు పటాన్ చెరు నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు భారీగా తరలి వెళ్లారు. పటాన్ చెరు పట్టణంలోని మైత్రి గ్రౌండ్ నుండి తుక్కుగూడ భారీ బహిరంగ సభకు బయలుదేరిన కాంగ్రెస్ ర్యాలిని నియోజకవర్గ ఇంఛార్జి కాట శ్రీనివాస్ గౌడ్ ఎంపీ అభ్యర్థి నీలం మధుతో కలిసి ప్రారంభించారు. పటాన్ చెరు నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు సభకు భారీగా బయలుదేరి వెళ్లారు.



# కేంద్రంలో రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమే

- బండి రమేష్
- జన జాతర సభకు భారీగా జన సమీకరణ..

**విశాలభారతి, కూకట్ పల్లి**:పార్లమెంట్ ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించి కేంద్రంలో అధికారం లోకి వస్తుందని కూకట్ పల్లి కాంగ్రెస్ అభ్యర్థి బండి రమేష్ ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ తలపెట్టిన తుక్కగూడ జన జాతర సభలో పాల్గొనేందుకు పెద్ద ఎత్తున జనాన్ని సమీకరించారు. మల్కాజిగిరి పార్లమెంట్ తో పాటు కంటోన్మెంట్ ఉపఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించి కేంద్ర నేతలకు, రాష్ట్ర నేతలకు బహుమతిగా ఇవ్వాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.స్థానిక కూకట్ పల్లి నియోజికవర్గం కైతలపూర్ నుంచి సుమారు 100 బస్సుల్లో జనాన్ని తరలించాగ బండి రమేష్ జెండా ఊపి ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో కో ఆర్డినేటర్ కోటంరెడ్డి వినయ్ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు, మహిళా అధ్యక్షులు, కార్యకర్తలు, సీనియర్ నాయకులు పదివేల మందికి పైగా భారీ ఎత్తున తరలి వెళ్లారు.



తుక్కుగూడ రాజీవ్ గాంధీ ప్రాంగణంలో జరిగే జనజాతర సభ కు ఎల్బీనగర్ నియోజకవర్గం నుండి తరలి వెళ్లే బస్సులను ఏఐసీసీ అధికార ప్రతినిధి, టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్ మధు యాష్కి గౌడ్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మన్సురాబాద్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బుడ్డా సత్యనారాయణ తిరిగి రమేష్ , పెద్ద ఎత్తున కార్యకర్తలు పాల్గొన్నారు.



# మల్కాజిగిరిలో బిజెపి జెండా ఎగరడం ఖాయం

- గరికపాటి మోహన్ రావు

**ఎల్బీనగర్, విశాలభారతి:** బీజేపీ పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని వనస్థలిపురం డివిజన్ లోని హిల్ కాలనీ కమ్యూనిటీ హాల్ లో రంగారెడ్డి అర్బన్ జిల్లా అధ్యక్షులు సామ రంగారెడ్డి ఆధ్వర్యంలో టిఫిన్ బైఠక్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ రాజ్యసభ సభ్యులు గరికపాటి మోహన్ రావు విచ్చేసారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని జాతీయ పార్టీ సూచన మేరకు ఉదయం 8 : 30 నుండి 9 : 30 వరకు పోలింగ్ బూత్ లోని కార్యకర్తలందరు అల్పాహారాన్ని సేవించడం దీనిని టిఫిన్ బైఠక్ పేరుతో 299 , 300 బూత్ లో గల నాయకులు కార్యకర్తలు కలుసుకొని మే 13 న జరగబోయే మల్కాజ్గిరి పార్లమెంట్ ఎన్నికలలో ఏ విధంగా విజయం సాదించాలి, దేశవ్యాప్తంగా 400 స్థానాలు విజయం సాధించడమే సంకల్పంగా పెట్టుకుంది అన్నారు.మల్కాజ్గిరి పార్లమెంట్ పరిధిలో ఎల్.బి నగర్ నియోజకవర్గం నుండే అత్యధిక మెజారిటీ సాధిస్తామన్నారు. అనంతరం అభ్యుదయ నగర్ లో జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో నూతి శ్రీనివాస్ రావు , మధుకర్ గౌడ్ , బద్దం రాంరెడ్డి , కిరణ్ యాదవ్ , భద్ర రాజు, రాజ్ కుమార్ , వెంకట్ రెడ్డి , కాలనీ వాసులు పాల్గొన్నారు.



# బీఆర్ఎస్ కు భారీ షాక్

- బీజేపీలో చేరిన మొగుడంపల్లి జడ్పీటీసీ అరుణ మోహన్ రెడ్డి
- బిజెపి తోనే అభివృద్ధి సాధ్యం
- కాంగ్రెస్ ది ప్రజావ్యతిరేక పాలన
- బీజేపీ ఎంపీ అభ్యర్థి బి బి పాటిల్

**జహీరాబాద్, విశాలభారతి:**సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ నియోజకవర్గం మొగుడం పల్లి మండలం జడ్పీటీసీ అరుణ మోహన్ రెడ్డి మొగుడం పల్లి సర్పంచ్ పట్లోళ్ల సుగుణమ్మ తో కలసి బిఆర్ఎస్ కు రాజీనామా చేసి ఎంపీ బిబి పాటిల్ సమక్షంలో బీజేపీ లో చేరారు. దీంతో మొగుడంపల్లిలో బిఆర్ఎస్ కు భారీ షాక్ తగిలింది. శనివారం హైదరాబాద్ లో బీజేపీ నాయకులు ఉమాకాంత్ పాటిల్ , గోవర్ధన్ రెడ్డి ల ఆధ్వర్యంలో బిజెపి ఎంపీ అభ్యర్థి బీబీ పాటిల్ సమక్షంలో బిజెపి లో చేరారు. బీబీ పాటిల్ వారికి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎంపీ బిబి పాటిల్ మాట్లాడుతూ బిజెపి తోనే అభివృద్ధి సాధ్యం అని తెలిపారు. దేశంలో మోడీ వేవ్ నడుస్తుందని, మూడోసారి ప్రధానిగా మోడీ అవ్వడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రజా వ్యతిరేక పాలనను అవలంభిస్తోందని, దేశంలో, తెలంగాణ లో కాంగ్రెస్ చేసిన అభివృద్ధి శూన్యం అని తెలిపారు. జహీరాబాద్ గడ్డపై కాషాయ జెండాను ఎగురవేసి మోడీకి బహుమతిగా ఇద్దామని తెలిపారు. జహీరాబాద్ లో బిజెపి గెలుపుకు ప్రతి కార్యకర్త సైనికుల్లా పని చేయాలని ఆయన పార్టీ శ్రేణులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మోహన్ రెడ్డి, జగదీశ్వర్ పటేల్, తదితరులు ఉన్నారు.



# బిజెపి ఆవిర్భావ దినోత్సవ వేడుక

**సిరికొండ, విశాల భారతి:**సిరికొండ మండలం చిన్న వాల్గాట్ గ్రామంలో భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. 1952 ఏప్రిల్ 6 వ తేదీన జాతీయ ఉద్యమ నేత మాజీ కేంద్రమంత్రి అయిన శ్యాం ప్రసాద్ ముఖర్జీ ఏర్పాటు చేశారాని,ఈనాటికి దిగ్విజయంగా 72 ఏళ్ళు పూర్తి ఐనదని, ప్రతి సంవత్సరం ఏప్రిల్ 6న పార్టీ ఆవిర్భవ దినోత్సవాన్ని నిర్వహిస్తామని చిన్న వాల్గాట్సం యువ మోర్చా నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా భారతదేశంలోని ప్రతి బూత్ స్థాయిలో పార్టీ జెండాను ఆవిష్కరించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో చిన్న వాల్గాట్ భారతీయ జనతాపార్టీ కార్యకర్తలు ప్యాట్ల నవీన్, రొండ్ల బుమారెడ్డి, బడాల ప్రేమ్ కుమార్, బడాల జనార్దన్, మేధారి గంగభపు, రాజు, అరవింద్ ప్యాట్ల, తెనుగు దాసు, గోగు గంగారెడ్డి, వడ్ల హనుమాదాస్, గౌరు చిన్న ఎర్రన్న తదితరులు వున్నారు.

# బీజేపీ ఆధ్వర్యంలో టిఫిన్ బైటక్



**మందమర్రి టౌన్, విశాల భారతి;**భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని పార్టీ అధిష్టానం ఆదేశాల మేరకు పట్టణ అధ్యక్షుడు మార్త కుమారస్వామి ఆధ్వర్యంలో టిఫిన్ బైటక్ కార్యక్రమం నిర్వహించారు. శనివారం పట్టణంలోని 17, 8, 9 పోలింగ్ బూతులలో బిజెపి నాయకులు, కార్యకర్తలు అల్పాహారం భుజిస్తూ, పార్టీ స్థితిగతులు, జరగనున్న ఎంపీ ఎన్నికల్లో భాజపా గెలుపు దిశగా చేయవలసిన ప్రచారం తదితర అంశాలపై చర్చించారు. టిఫిన్ బైటక్ కార్యక్రమానికి పట్టణ సీనియర్ నాయకుడు మేకల రమేష్ ఇంచార్జ్ గా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఉపాధ్యక్షులు తుపాకుల శ్రీనివాస్, కార్యదర్శులు ములుమూరి రమేష్, బైరి శ్రీనివాస్, రాం కిష్టయ్య, సీనియర్ నాయకులు రాంటెంకి దుర్గరాజ్ తదితరులు పాల్గొన్నారు.



# తుక్కుగూడ సభకు బయలుదేరిన కాంగ్రెస్ శ్రేణులు

**సైదాపూర్,విశాల భారతి:**నేడు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో తుక్కుగూడలో జరుగుచున్న విజయభేరి సభకు మండల వ్యాప్తంగా పార్టీ శ్రేణులు పలువాహనాలలో తరలి వెళ్లారు. తెలంగాణ ఇచ్చిన సోనియాగాంధీ బహిరంగ సభలో పాల్గొనుటకు, కుటుంబ పాలనకు చరమగీతం పాడేందుకు పార్టీ శ్రేణులు భారీగా తరలిరావాలని పార్టీ నాయకులు ఇచ్చిన పిలుపు మేరకు తరలి వెళ్లారు. తరలిన వారిలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దొంత సుధాకర్,జిల్లా నాయకులు గుండారపు శ్రీనివాస్,మిట్టపల్లి కిష్టయ్య,పంతంగి రవీందర్,వీరగోని శంకర్,వీరగోని సదానందం,మామిడి మల్లేశం దాసరి సందీప్ తదితరులు పాల్గొన్నారు.



# ఆదర్శ విద్యార్థుల విహారయాత్ర

**ధర్పల్లి, విశాల భారతి:**ఆదర్శ పాఠశాల ధర్పల్లి విద్యార్థులు శనివారం విజ్ఞాన విహారాయాత్రకు వెళ్లడం జరిగింది. ఆదర్శ పాఠశాల ప్రిన్సిపల్ రాజేంద్ర సాహెబ్ మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వ మందిస్తున్న పియంశ్రీ కి ఎంపికైన విషయం తెలిసిందే. పియంశ్రీ పథకంలో భాగంగా విద్యార్థులను విజ్ఞాన యాత్రకు తీసుకొని పోచంపాడ్ వెళ్లడం జరిగింది. ఆరవ తరగతి నుండి తొమ్మిదవ తరగతి విద్యార్థులు, విద్యార్థులు శ్రీరామ్ సాగర్ డ్యాం నిర్మాణం,అక్కడ జరిగే పవర్ జనరేషన్, ఇతర విజ్ఞాన విద్యా విషయాలను చూసి నేర్చుకున్నరని ప్రిన్సిపాల్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్, ఉపాధ్యాయ బృందం, ఎన్.వి. వి. సత్యనారాయణ, రాజ్ కుమార్, గణేష్, రాజు, సవిత, దీప్తి, రాధిక,వర్ష, కవిత, విద్యార్థినీ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు



# ఆలయ వార్షికోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్యే

**నారాయణఖేడ్, విశాల భారతి:**నారాయణఖేడ్ పట్టణం మంగల్ పేట్ గ్రామంలోని అతి పురాతనమైన దుర్గ భవాని ఆలయ ప్రాంగణంలో ఆలయ 17వ వార్షికోత్సవ కార్యక్రమం అత్యంత వైభవపీఠంగా నిర్వహించారు. ఈ మేరకు చండీయాగం చేసి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి, బ్రహ్మర్షి మలమంచి మోహన్ జోషి, లలితా దేవి వైభవం ట్రస్ట్ మహిళలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# తాగునీటి సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకోవాలి

**వనపర్తి, విశాల భారతి:**జిల్లాలోని ఏ ఒక్క గ్రామంలో తాగు నీటి సమస్య రాకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా ప్రత్యేక అధికారి (రాష్ట్ర ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ బోర్డ్ డైరెక్టర్, కార్యదర్శి) శృతి ఓజా ఆదేశించారు. వేసవి కాలంలో తాగు నీటి సమస్య రాకుండా చూసేందుకు రాష్ట్ర ప్రభుత్వం జిల్లాలకు ప్రత్యేక అధికారులను నియమించగా వనపర్తి జిల్లాకు శృతి, ఓజా ఐ. ఏ.ఎస్ ను నియమించడం జరిగింది. ఇందులో భాగంగా శనివారం ప్రత్యేక అధికారి శృతి ఓజా వనపర్తి జిల్లాను సందర్శించి జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్ తో కలిసి ఐ.డి.ఒ.సి ప్రజావాణి హాల్లో మండల ప్రత్యేక అధికారులు, మిషన్ భగీరథ అధికారులు, ఎంపీడీవో లు, మున్సిపల్ కమిషనర్లతో




తాగు నీటి సరఫరా, సమస్యల పై సమీక్ష నిర్వహించారు. వనపర్తి జిల్లాలో తాగునీటి డిమాండ్ ఎంత ఉంది, సప్లై ఎంత ఇస్తున్నామ్ము అనే వివరాలను మిషన్ భగీరథ కార్యనిర్వాహక ఇంజనీరును అడిగి తెలుసుకున్నారు. ఎక్కడైనా హ్యాబిటేశన్ లో మిషన్ భగీరథ నుంచి నీటి కొరత ఏర్పడితే వెంటనే స్థానికంగా ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా తాగునీరు సరఫరా చేయాలని సూచించారు. వేసవిలో తాగు నీటి సమస్య తలెత్తకుండా ప్రతి గ్రామంలో, ప్రతి మున్సిపాలిటీ వార్డుల్లో ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక చేసుకొని సమస్యలను అధిగమించెందుకు సిద్ధంగా ఉండాలని సూచించారు. ఎస్. డి.ఎఫ్ పనులు మూడు రోజుల్లో పూర్తి చేయాలని మిషన్ భగీరథ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ యం. నగేష్, మిషన్ భగీరథ అధికారులు, జిల్లా అధికారులు, మండల ప్రత్యేక అధికారులు, ఎంపీడీవో లు, ఏ.ఈ లు తదితరులు పాల్గొన్నారు.



# అన్ని గ్రామాలలో రెపరెపలాడిన బీజేపీ పార్టీ జెండా

**ధర్పల్లి, విశాల భారతి:**ధర్పల్లి మండలంలో శనివారం భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. బిజెపి మండల అధ్యక్షులు లోలం గంగారెడ్డి తన కార్యకర్తలతో కలిసి మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో, అన్ని గ్రామాలలో బీజేపీ పార్టీ జెండా ఎగరవేసి దేశ ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు లోలం గంగారెడ్డి మాట్లాడుతూ అటల్ బిహారి వాజ్పేయి, లాక్ కృష్ణ అద్వానీల కృషితో భారతీయ జనతా పార్టీని ప్రారంభించారని, ఇద్దరితో మొదలైన పార్టీ నేడు భారతదేశంలో నాలుగు వందల పై చిలుకు ఎంపీ సీట్లను సాధించే సత్తా చాటుకుందని, కలియుగ పురుషుడు నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో భారత దేశము అన్ని రంగాలలో అభివృద్ధి బాటలో పయనిస్తుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు చిలుక మహేష్, బాడిద గంగారెడ్డి, తాళ్ల రాము, తదితరులు పాల్గొన్నారు.

# తాగునీటి సమస్యపై వాస్తవిక నివేదికలు ఇవ్వాలి



**వనపర్తి, విశాల భారతి:**తాగు నీటి సమస్య పై క్షేత్ర స్థాయిలో ఉన్న వాస్తవిక నివేదికలు ఇవ్వాలని లేని పక్షంలో చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్ అధికారులను ఆదేశించారు. శనివారం మధ్యాహ్నం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో మిషన్ భగీరథ ఇంజనీర్లు, ఎంపీడీవోలు, ఎంపివో లతో గ్రామాల్లో తాగు నీటి సరఫరా పై సమీక్ష నిర్వహించారు. ప్రతి గ్రామంలో వాస్తవిక నీటి డిమాండు ఎంత ఉంది, మిషన్ భగీరథ ద్వారా ఎంత నీరు సరఫరా అవుతుంది, మిగిలిన నీరు సరఫరా ఏ విధంగా జరుగుతుంది, నీటి సరఫరాలో ఉన్న ప్రస్తుత సమస్యలు ఎంటి, ప్రత్యామ్నాయ మార్గాలు ఏ విధంగా పరిష్కరించేందుకు ప్రణాళికలు చేసుకున్నారో నివేదికను సాయంత్రంలోగా ఇవ్వాల్సిందిగా ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్, మిషన్ భగీరథ ఈ.ఈ మేఘా రెడ్డి, ఎంపీడీవో లు, ఎంపీఒలు తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా హనుమాన్ మహాపడి పూజ

**ధర్పల్లి, విశాల భారతి:**ధర్పల్లి మండల కేంద్రంలోని కాలేజీ తండాలో మలావత్ నర్సింగ్ స్వామి ఇంటిలో శ్రీ వీర హనుమాన్ మహా పూజ కన్నుల పండుగగా జరిగింది. పురోహితులు శ్రీ అల్లాడి శ్రీనివాస్, గురు స్వామి రమణ ఆధ్వర్యంలో మహా పడిపూజను నిర్వహించారు. హనుమాన్ భక్తులు ఉదయం నుండి పూజా ప్రాంగణంలో అరటి చెట్లతో పందిళ్లు వేసి, మండపాన్ని అందంగా ముస్తాబు చేశారు. అనంతరం ఆంజనేయ స్వామి మహా పడిపూజ వందలాదిమంది హనుమాన్ స్వాముల తో రామనామ స్మరణతో తండా ప్రాంగణం మారబోగింది. ఈ కార్యక్రమంలో చుట్టుపక్కల గ్రామాల హనుమాన్ భక్తులు, తండా ప్రజలు,తదితరులు పాల్గొన్నారు.




# ఓటు హక్కు రాజ్యాంగం కల్పించిన వజ్రాయుధం

**వనపర్తి, విశాల భారతి:**ఓటు హక్కు అనేది ప్రజాస్వామ్యంలో పౌరులకు రాజ్యాంగం కల్పించిన వజ్రాయుధమని, దాన్ని ప్రతి ఒక్కరూ వినియోగించుకొని నవ సమాజ నిర్మాణానికి కృషి చేయాలని వనపర్తి జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ పిలుపునిచ్చారు. ఎన్నికల కమిషన్ స్వీప్ కార్యక్రమంలో భాగంగా శనివారం ఓటు హక్కు వినియోగంపై ఓటర్లకు అవగాహన కల్పించేందుకు పాలిటెక్నిక్ కళాశాల మైదానం నుండి నిర్వహించిన 5కే రన్ కార్యక్రమానికి కలెక్టర్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... ఓటు హక్కు భారత రాజ్యాంగం పౌరులకు కల్పించిన హక్కు అని, ప్రతి ఒక్కరూ తమ అమూల్యమైన ఓటు హక్కును వినియోగించి, ప్రజాస్వామ్య బలోపేతానికి సహకరించాలని కోరారు. ఈ సందర్భంగా ఓటు హక్కుపై అవగాహన కల్పించేందుకు కలెక్టర్ ప్రత్యేకంగా రాయించిన పాట సీడీ నీ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్, అదనపు కలెక్టర్ రెవెన్యూ యం. నగేష్ తదితరులు పాల్గొన్నారు.



# పాఠశాలలో మౌలిక వసతులు ఏర్పాటు చేయాలి

**వనపర్తి, విశాల భారతి:**పాఠశాలలు పునఃప్రారంభం అయ్యేలోగ పాఠశాలలను అన్ని మౌలిక వసతులతో చక్కగా తీర్చి దిద్దుకోవాలనీ జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్ సూచించారు. శనివారం సాయంత్రం కలెక్టరేట్ ప్రజావాణి హాల్లో అమ్మ ఆదర్శ పాఠశాల కార్యక్రమం పై కమిటీ సభ్యులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ అవగాహన కార్యక్రమానికి అధ్యక్షత వహించిన జిల్లా కలెక్టర్ కమిటీ నిర్వర్తించాల్సిన బాధ్యతలను వివరించి చెప్పారు. గ్రామాల్లో, మున్సిపాలిటీలలో ఉన్న పాఠశాలల్లో ఉన్న సమస్యలు గుర్తించి మౌళిక సదుపాయాలు కల్పించే విధంగా చర్యలు తీసుకోవాల్సి ఉంటుందన్నారు. తాగు నీరు, మరుగుదొడ్లు, విద్యుత్, ఏమైనా రిపేర్లు ఉంటే చేయించడం తో పాటు ప్రభుత్వ పాఠశాలల్లో నమోదు శాతం పెంచే విధంగా చేయాలన్నారు. ఈ అవగాహన సమావేశంలో అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్, రోడ్లు భవనాలు కార్యనిర్వహక ఇంజనీరు దేశ్యా నాయక్ తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ కు పార్లమెంట్ ఎన్నికల్లో బుద్ధి చెప్పాలి

- శిల్పారెడ్డి

**వనపర్తి, విశాల భారతి::** భారతీయ జనతా మహిళా మోర్చా వనపర్తి అసెంబ్లీ నియోజకవర్గ సదస్సు జిల్లా అధ్యక్షురాలు అశ్విని రాధ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరైన మహిళా మోర్చా రాష్ట్ర అధ్యక్షురాలు డా.మేకల శిల్పా రెడ్డి మాట్లాడుతూ నవంబర్లో జరిగిన శాసనసభ ఎన్నికల్లో 6 గ్యారంటీల పేరుతో మహిళలను మోసం చేసి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ నాలుగు నెలలు అవుతున్న ఒక్క గ్యారెంటీని కూడా అమలు చేయలేదని ఎన్నికల కోడ్ చెప్పి ప్రజలను మభ్యపెడుతున్నారని, ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన తర్వాత మొదటి క్యాబినెట్ మీటింగ్ లోనే 6 గ్యారంటీలకు చట్టబద్ధత కల్పిస్తామని బూటకపు వాగ్దానం చేశారని అన్నారు. కానీ వాటిని అమలు చేయడంలో విఫలమయ్యారని విమర్శించారు. రాష్ట్ర ప్రజలను గాలికి వదిలేసి ప్రతిపక్ష పార్టీల ప్రజాప్రతినిదులను చేర్చుకోవడంపై కాంగ్రెస్ పార్టీ దృష్టి పెట్టిందని అన్నారు. మే 13న జరిగే పార్లమెంటు ఎన్నికల్లో నాగర్ కర్నూల్ అభ్యర్థి పోతుగంటి భరత్ ప్రసాద్ ని అత్యధిక మెజార్టీతో గెలిపించేలా ప్రతి కార్యకర్త, నాయకుడు అహర్నిశలు శ్రమించి రేవంత్ రెడ్డి ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరించి బూటక హామీలతో మరొక్కమారు ఓటు కోసం వచ్చే కాంగ్రెస్ నాయకులకు కారు కాల్చి వాత పెట్టేలా కమలం గుర్తుపై ఓటు వేసి ఎంపీ అభ్యర్థి భరత్ ప్రసాద్, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గారికి మద్దతుగా నిలబడాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో బిజెపి జిల్లా అధ్యక్షులు డి నారాయణ జిల్లా పరిషత్ చైర్మన్ ఆర్. లోకనాథ్ రెడ్డి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అయ్యగారి ప్రభాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# రైతన్నల పక్షపాతి బీఆర్ఎస్

- అన్నదాతలను మోసం చేస్తున్న కాంగ్రెస్
- మరిపెడ రైతుదీక్షలో మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్

**మరిపెడ, విశాలభారతి:** కల్లబొల్లి మాటలతో అధికారం చేజిక్కించుకున్న కాంగ్రెస్ పార్టీ అన్నదాతలను నిలువునా మోసంచేసిందని మాజీ ఎమ్మెల్యే ధరంసోత్ రెడ్యానాయక్ మండిపడ్డారు.శనివారం మరిపెడ పట్టణ కేంద్రంలో రైతుదీక్ష కార్యక్రమం చేపట్టారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేసిఆర్ నాయకత్వంలోని బీఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్న కాలంలో రైతుని రాజుగా చేశామని గుర్తు చేశారు. రైతుబంధు,రైతుబీమా,ఉచిత కరెంట్ ఇచ్చి రైతు పక్షపాతిగా నిలిచామన్నారు. చివరి ఆయకట్టు వరకు కాళేశ్వర ప్రాజెక్టు నుండి

సాగునీరు ఇచ్చి బీడు భూములను పంట పోలాలుగా మార్చమన్నారు.రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అలవికానీ హామీలు ఇచ్చి మోసంతో అధికారంలోకి వచ్చిందని ఆరోపించారు. కాంగ్రెస్ వచ్చినప్పటి నుండి కరువు మొదలైందని విమర్శించారు. కాంగ్రెస్ పాలనలో రైతులకు ఇరవై నాలుగు గంటలు కరెంటు కలగ మిగిలిందని ఏద్దేవా చేశారు.సాగునీరు ఇవ్వక పోవడంతో పంటలు ఎండి అన్నదాతలు అరిగోస పడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేసిఆర్ పంటలను పరిశీలించిన అనంతరం సాగునీటిని ప్రభుత్వం విడుదల చేసిందని తెలిపారు.అనంతరం ఇటీవలే అకస్మాత్తుగా మృతి చెందిన సీనియర్ బీఆర్ఎస్ నాయకుడు రామసహాయం రంగారెడ్డికి నివాళిగా మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ నూకల వెంకటేశ్వర రెడ్డి,జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ గుడిపుడి నవీన్ రావు,మరిపెడ ఎంపీపీ అరుణ రాంబాబు, జెడ్పీటీసీ శారద రవీందర్ తదితరులు పాల్గొన్నారు.



# జన జాతర సభకు తరలిన కాంగ్రెస్ నాయకులు

**తొర్రూరు, విశాలభారతి:** కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జి హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి, పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశశ్విని రెడ్డి ఆదేశాల మేరకు తెలంగాణ గడ్డపై జాతీయ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ఎన్నికల మేనిఫెస్ట్ ప్రకటించేందుకు తుక్కుగూడలో తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ఏర్పాటు చేసిన జన జాతర బహిరంగ సభకు తొర్రూరు మండలం నుండి కాంగ్రెస్ పార్టీ నాయకులు శనివారం భారీ సంఖ్యలో తరలి వెళ్లారు.ఈ సందర్భంగా మాజీ టీపీసీసీ సభ్యులు కేతిరెడ్డి నిరంజన్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ నాయకులు హనుమాండ్ల తిరుపతిరెడ్డి లు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు వచ్చిన హామీలను అమలు చేసి తీరుతుందన్నారు. త్వరలో జరగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో అత్యధిక సీట్లు గెలిచి కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని,రాహుల్ గాంధీ ప్రధానమంత్రి కావడం ఖాయం అన్నారు. కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే భారతదేశ దశ దిశ మార్చుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సుంచు సంతోష్,పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్,మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ అనుమాండ్ల నరేందర్ రెడ్డి, కాంగ్రెస్ నియోజకవర్గ నాయకులు పెదగాని సోమయ్య, నాయకులు చిత్తలూరు శ్రీనివాస్ గౌడ్,మెరుగు మల్లేశం గౌడ్,నరేందర్ రెడ్డి, సోమిరెడ్డి ,వల్లపు యాకయ్య, ఇమ్మడి శ్రీనివాస్, సతీష్,రోహిత్, పూల నాయక్, సురేందర్, గోపి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# సాగర్ నీటి విషయంలో కాంగ్రెస్ శ్రేణులు మౌనం వీడాలి



**నేరేడుచర్ల, విశాలభారతి:** సాగర్ ఎడమ కాల్వ ద్వారా నీటి విడుదల చేసి నేరేడుచర్ల పాలకవీడు ప్రాంతాల్లో చెరువులను నింపకుండా ఖమ్మం జిల్లాకు నీరు తరలించడం పట్ల కాంగ్రెస్ శ్రేణులు మౌనం విడాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు వ్యాఖ్యానించారు. శనివారం నాడు ఆయన పాలక వీడు మండల సిపిఐ కార్యదర్శి ముల్లా జానయ్యతో కలిసి విడుదల చేసిన పత్రికా ప్రకటనలో ఖమ్మం జిల్లాకు చెందిన మంత్రులు ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి నల్లగొండ జిల్లాలో ఉన్న నాగార్జునసాగర్ డ్యామ్ నుంచి ప్రతిరోజు 5000 క్యూసెక్కుల నీళ్లను ఖమ్మం జిల్లాకు తరలిస్తుంటే ఉమ్మడి నల్గొండ జిల్లాకు చెందిన ఇద్దరు మంత్రులు ఎందుకు మౌనంగా ఉన్నారని ఆయన ప్రశ్నించారు

ముఖ్యంగా నేరేడుచర్ల పాలకీడు మండలాలకు చెందిన చెరువులు పూర్తిగా ఎండిపోయి పశువులకు పక్షులకు తాగేందుకు నీరు దొరకక మూగజీవులు అల్లాడుతున్నాయని కనీసం ఆ మూగజీవాల రోదన చూసైనా మంత్రులు చలించాలనిఆయన కోరారు. పక్క జిల్లా మంత్రులు నీళ్లు తరలించికు వెళుతుంటే ఈ జిల్లా మంత్రులు ఎందుకు స్పందించడం లేదని పైగా భారీ నీటి పారుదల శాఖ మంత్రిగా ఉన్న ఉత్తం కుమార్ రెడ్డి గారికి ఈ జిల్లా ప్రజల ఇబ్బందులు తొలగించే బాధ్యత లేదా అని, అందువల్ల కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ప్రజల పక్షాన నిలబడి మంత్రి ఉత్తంకుమార్ రెడ్డిని ఒప్పించి ఈ ప్రాంత చెరువులు కుంటలు నింపేలా చర్యలు తీసుకోవాలని, గత 50 ఏళ్లలో లేని నీటి ఎద్దడి ప్రస్తుతం కనిపిస్తుందని నీటి ఎద్దడి నివారణ చర్యలు చేపట్టాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. తప్ప తగిన కార్యాచరణ లేదని కళ్ళ ముందు నుంచే సూర్యాపేట జిల్లా నుంచి పోలీసు పహారా పెట్టి ఖమ్మం జిల్లాకు నీళ్లు తరలిస్తుంటే అధికారులు మౌనంగా ఉండడం తప్ప చేసేది ఏముంది అని ఆయన ప్రశ్నించారు.



# సభకు బయలుదేరిన కాంగ్రెస్ పార్టీ శ్రేణులు

**నేరేడుచర్ల, విశాలభారతి:** తుక్కుగూడలో జరుగుతున్న మీటింగ్ కి భారీ నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి ఆదేశాల అనుసారం ముకుందాపురం నుండి భారీగా కదిలిన కాంగ్రెస్ శ్రేణులు గ్రామ శాఖ అధ్యక్షుడు పగిడి నవీన్ కుమార్ ఆధ్వర్యంలో పల్లె బస్కర్, పోతురాజు అశోక్, పగిడి నిఖిల్, గౌతమ్, సంతోష్, కాశయ్య, నరసయ్య, సంపత్, గోపయ్య, వెంకన్న , లకుమల్ల సైదులు , పల్లె నాగయ్య,తదితరులు పాల్గొన్నారు



# తుక్కుగూడకు బయలుదేరిన కాంగ్రెస్ పార్టీ శ్రేణులు

**దేవరుప్పుల, విశాలభారతి:** నేడు సాయంత్రం తుక్కుగూడలో జరిగే కాంగ్రెస్ జనజాతర సభకు జాతీయ అధ్యక్షుడు ఖర్గే,జాతీయ నాయకుడు రాహుల్, తెలంగాణ రాష్ట్ర సిఎం రేవంత్,కాంగ్రెస్ ముఖ్య నాయకులు పాల్గొని జాతీయ మేనిఫెస్టో విడుదల చేయనున్న విషయం అందరికి తెలిసిందే. అందులో భాగంగానే పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి,పాలకుర్తి నియోజక వర్గ ఇంచార్జి హనుమాండ్ల ఝాన్సీ రెడ్డిల ఆదేశాల మేరకు దేవరుప్పుల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నల్ల శ్రీరాములు అధ్వర్యంలో తుక్కుగూడలో జరిగే జన జాతర భారీ బహిరంగ సభకు కాంగ్రెస్ శ్రేణులు బయలుదేరి వెళ్లారు.

# విద్యార్థులకు బస్సు సౌకర్యం కల్పించాలి

- **సామాజిక కార్యకర్త,లాయర్ కర్నే రవి**



**మణుగూరు, విశాలభారతి** : సింగరేణి పాఠశాల విద్యార్థులు బస్సు సౌకర్యం లేక ఇబ్బంది పడుతున్న విషయం గూర్చి సంబంధిత విద్యాశాఖ అధికారికి మణుగూరు మండలం బాలాజీ నగర్ గ్రామ నివాసి లాయర్ కర్నే రవి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పీవీ కాలనీ సింగరేణి స్కూల్లో చదువుతున్న పిల్లలకు పాఠశాలకు తీసుకురావడానికి బస్సులు ఏర్పాటు చేశారు. వాటి కాలపరిమితి ముగిసిన కారణంగా విద్యార్థులు బస్సు రాక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని మండుతున్న ఎండల్లో నడిచి వెళ్తుంటే మరికొందరు విద్యకు పూర్తిగా దూరమవుతున్నారన్నారు. బస్సు సౌకర్యం లేకపోవడం వల్ల ఎండలో నడిచి వెళ్లాలంటే నరకప్రాయంగా మారిందని పరిస్థితులు విద్యార్థుల పాలిట శాపంగా మారాయి అని ఆయన అన్నారు. విద్యార్థులు పాఠశాలకు వెళ్లి చదువుకోవాలంటే ఈ నరకయాతన తప్పడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.ఎవరు మండల విద్యాశాఖ అధికారి పిల్లలు పడుతున్న ఇబ్బందులు దృష్టిలో ఉంచుకొని బస్సు సౌకర్యం కల్పించాలని ఆయన కోరారు.



# ఏకగ్రీవంగా వనపర్తి బల్దియా పీఠం కాంగ్రెస్ కైవసం

**వనపర్తి, విశాల భారతి:** వనపర్తి బల్దియాలో కొన్ని నెలలుగా కొనసాగిన చైర్మన్, వైస్ చైర్మన్ పదవుల కొత్తగా ఎన్నిక నిర్వహణకు చేయాలని పలు కౌన్సిలర్లు చేసిన అవసరం చేసిన ప్రయత్నాలు సఫలమయ్యాయి. శనివారం ఎన్నికల రిటర్నింగ్ ఆఫీసర్ ఆర్డీవో పద్మావతి అధ్యక్షతన నిర్వహించిన ఎన్నికల సమావేశం మున్సిపల్ కార్యాలయంలో చేపట్టారు.

బిఆర్ఎస్ కౌన్సిలర్లు బలపరీక్షకు హాజరుకావాలని నోటీస్ ఇచ్చిన రాకపోవడంతో రాజకీయా బుజ్జగింపులు, ససేమిరా వంటివి చోటు చేసుకుంటే అని అందరిలో ఉత్కంఠ భరితంగా ఆశలు రేపాయి. అయితే కోరం సభ్యులు ఈ ఎన్నిక సమావేశానికి 22 మంది హాజరు అవ్వగా, ఎక్స్ అఫీషియల్ సభ్యునిగా స్థానిక ఎమ్మెల్యే తుడి మేఘ రెడ్డి హాజరయ్యారు. హాజరైన కౌన్సిలర్ సభ్యులు, ఎమ్మెల్యేతో పాటు అభ్యర్థించడంతో ఏకగ్రీవంగా చైర్మన్ పుట్టపాకల మహేష్, వైస్ చైర్మన్ పాకనాటి కృష్ణ ఎన్నికయ్యారు. వనపర్తి మున్సిపాలిటీలో 33 మంది కౌన్సిలర్ ఉండగా, బలపరీక్ష ఎన్నికల నిర్వహణకు 22 మంది, ఎక్స్ అఫీషియ సభ్యునిగా ఎమ్మెల్యే ఒకరు హాజరయ్యారు. మిగతా 11 మంది సభ్యులు హాజరు కాలేకపోయారు. కొత్తగా ఎన్నుకున్న చైర్మన్, వైస్ చైర్మన్ గా ఎన్నుకున్న సభ్యులను స్థానిక ఎమ్మెల్యే తుడి మేఘారెడ్డి అభినందించి, శుభాకాంక్షలు తెలియజేశారు. ఎమ్మెల్యే మేఘా రెడ్డి మాట్లాడుతూ.. వనపర్తి ప్రజల కోసం ప్రగతి పథంలో నడిపేందుకు కృషి చేసినందుకు సహకరిస్తారు అన్నారు.



# కాంగ్రెస్ పార్టీలో చేరికలు

**నేరేడుచర్ల, విశాలభారతి :** నేరేడు చర్ల మండలం పెంచికల్ దిన్న గ్రామ నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరారు . మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొణతం చిన్న వెంకటరెడ్డి వర్కింగ్ ప్రెసిడెంట్ కట్టా రామారావు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ కండవాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పెరుగు నాగరాజు ఆధ్వర్యంలోపార్టీలో చేరిన వారిలో షేక్ జానీ వార్డ్ మెంబర్ కోడి రెక్క పవన్ కందుల మురళి యమగాని సాయి కోడి రెక్క సాయి పాలరపు నరేష్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. వీరికి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కొనతం చిన్న వెంకటరెడ్డి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.



# కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయం

- **రాష్ట్రంలో 17 ఎంపీ స్థానాలను గెలిపించాలి.**
- **రాష్ట్ర నాయకులు నూకల నరేష్ రెడ్డి**

**మరిపెడ, విశాలభారతి:** రాబోవు పార్లమెంటు ఎన్నికల్లో మానుకోటలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బలరాం నాయక్ గెలుపు తథ్యమని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు నూకల నరేష్ రెడ్డి అన్నారు.శనివారం మండలంలోని పురుషోత్తమాయ గూడెం గ్రామం నుండి భారీగా వాహన ర్యాలీతో తుక్కుగూడ జనజాతర ఎన్నికల శంఖారావ మహాసభకు ఆయన తరలి వెళ్లారు. ఈ సందర్భంగా మరిపెడలో నూకల నరేష్ రెడ్డి మాట్లాడుతూ కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఆవశ్యకమన్నారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజాపాలన కొనసాగిస్తున్నారని తెలిపారు. ఆరు గ్యారంటీలను వంద రోజుల్లోనే అమలుచేసి చరిత్రలో నిలిచాడని తెలిపారు. కాంగ్రెస్ అధినేత్రి సోనియాగాంధీ,పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి రాహుల్ గాంధీ తుక్కుగూడ జనజాతర సభకు హాజరై కాంగ్రెస్ పార్టీ జనరంజక మ్యానిఫెస్టోని వెల్లడిస్తారని పేర్కొన్నారు. రాహుల్ గాంధీని ప్రధాని చేయడమే లక్ష్యంగా కాంగ్రెస్ శ్రేణులు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గందసిరి అంబరీష, పానుగోతు రాంలాల్, కాలం రవీందర్ రెడ్డి,మెంచు అశోక్ గౌడ్,కోట వెంకట్ రెడ్డి , అలువాల ఉపేందర్,అంబటి వీరభద్రం, వాంకుడోతు వీరన్న,గుండగాని సుందరయ్య,జగదీష్ తదితరులు పాల్గొన్నారు.



# బీజేపీ 44వ ఆవిర్భావ దినత్సవ వేడుకలు

**తొర్రూరు, విశాలభారతి:** భారతీయ జనతాపార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది.బీజేపి తొర్రూరు శాఖ అధ్యక్షుడు పల్లె కుమార్ ఆధ్వర్యంలో స్థానిక పార్టీ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన జెండా ఆవిష్కరణ కార్యక్రమం లో బీజేపీ పాలకుర్తి నియోజకవర్గ కన్వీనర్ పూసాల శ్రీమాన్ ముఖ్య అతిథిగా హాజరై బీజేపీ జెండా ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈసందర్బంగా ఆయన మాట్లాడుతూ అటల్ బిహారీ వాజపేయి,లాల్ కృష్ణ అద్వానీ గార్ల నాయకత్వంలో 1980లో ఏప్రిల్ 6 న బీజేపీ ఆవిర్భావం జరిగింది అని,అతి తక్కువ సమయంలో దేశంలోని అన్ని ప్రాంతాలకు విస్తరించి నేడు 14కోట్ల మంది సభ్యులతో ప్రపంచంలో అతి పెద్ద పార్టీగా బీజేపీ ఎదిగింది అని తెలిపారు.మిత్ర పక్షాలతో కలిపి దేశవ్యాప్తంగా 25రాష్ట్రాల్లో అధికారంలో ఉందని,303మంది పార్లమెంటు సభ్యులు,మిత్ర పక్షాలతో కలిపి 343మంది ఎంపీలతో నరేంద్ర మోడీ గారి నాయకత్వంలో కేంద్రంలో బీజేపీ అధికారంలోకి ఒన్ సాగుతుంది అని తెలిపారు. ఇప్పటికే వరుసగా రెండు పర్యాయాలు విజయవంతంగా పూర్తి చేసి ముచ్చటగా మూడోసారి అధికారంలోకి రాబోతుంది తెలిపారు. ధేశం ఫస్ట్ పార్టీ నెక్స్ అంటూ ధేశ హితం కోసం పని చేసే ఏకైక పార్టీ బీజేపీ అని తెలిపారు. కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర, జిల్లా, మండల, శక్తి కేంద్రం ఇంచార్జీలు, వివిధ మోర్చాల భాద్యులు, బూత్ కమిటీ అధ్యక్షులు కిన్నెర యాదగిరి, మంగళపెళ్ళి యాకయ్య,గడల శేఖర్, గట్ల భరత్ తదితరులు పాల్గొన్నారు.



# తుక్కుగూడ జన జాతరకి తరలిన నాయకులు

**చిట్యాల, విశాలభారతి:** తుక్కుగూడ జన జాతరబహిరంగ సభకు చిట్యాల మున్సిపాలిటీ చైర్మన్ కోమటి రెడ్డి చిన్న వెంకటరెడ్డి అధ్వర్యంలో భారీగా కాంగ్రెస్ పార్టీ నాయకులు బయలుదేరారు. బహిరంగ సభకి పీసీసీ ముఖ్య నాయకులు హాజరవు తుండటంతో మండలంలోని ముఖ్య నాయకులు జన సమీకరణను ప్రతిష్టాత్మకంగా తీసుకుని జనాలను భారీగా తరలించారు. మండలంలోని ప్రతి గ్రామం నుంచి వాహనాలలో భారీగా తరలి వెళ్లారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు జడల చిన్న మల్లయ్య, కౌన్సిలర్లు కోనేటి కృష్ణ, బెల్లి సత్తయ్య, వివిధ హోదాలలో ఉన్న నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# మాదక ద్రవ్యాల నిర్మూలనే లక్ష్యం

- **1 కోటి 93 లక్షల విలువగల అక్రమ గంజాయిని దగ్ధం చేసిన పోలీసులు**
- **గంజాయి అక్రమ రవాణ చేస్తే కఠిన చర్యలు**

**నార్కట్ పల్లి, విశాలభారతి**: మాదక ద్రవ్యాల నిర్మూలనే లక్ష్యమని నల్లగొండ జిల్లా యస్.పి చందనా దీప్తి ఐపిఎస్ అన్నారు.జిల్లా వ్యాప్తంగా అన్ని పోలీస్ స్టేషన్ ల పరిధిలలో 26 కేసులలో 1379 కేజీల గంజాయిని సీజ్ చేసి కోర్టు ఉత్తర్వుల ప్రకారం జనావసానికి దూరంగా ఉన్నటువంటి నార్కట్ పల్లి మండలం గుమ్మల బావి పోలీస్ ఫైరింగ్ రేంజ్ లో జిల్లా యస్.పి, డ్రగ్ డిస్పోజల్ కమిటీ అధ్వర్యంలో నిర్వీర్యం చేయడం జరిగింది. ఈ సందర్భంగా యస్.పి మాట్లాడుతూ మాదక ద్రవ్యాల నిర్మూలనే లక్ష్యంగా జిల్లా వ్యాప్తంగా అక్రమ గంజాయి రవాణా పైన జిల్లా పోలీసుల ఉక్కుపాదం మోపడం తో పాటు అక్రమ గంజాయి నివారణ పైన నిరంతర నిఘా పెడుతున్నామని జిల్లా వ్యాప్తంగా 26 కేసులలో 1379 కిలోల గంజాయిని సీజ్ చేసి దగ్ధం చేయడం జరిగిందని అన్నారు. యువత చెడు వ్యసనాలకు అలవాటు పడి జీవితాలు నాశనం చేసుకోవద్దని, ఎవరైనా అక్రమ గంజాయి రవాణా చేస్తే కఠిన చర్యలు తప్పవని,జిల్లా పోలీసుల నిరంతర నిఘా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ రాములు నాయక్, యస్.బి డి.యస్.పి రమేష్, నల్లగొండ డి.యస్.పి శివరాం రెడ్డి,డి.సి.ఆర్.బి డి.యస్.పి సైదా, సీఐ రాఘవరావు, బీసన్న, సైదులు,నాగరాజు, ఆర్.ఐ లు సూరప్ప నాయుడు, సంతోష్,నార్కట్ పల్లి ఎస్.ఐ అంతి రెడ్డి,డ్రగ్ డిస్పోజల్ కమిటీ అధికారులు పాల్గొన్నారు.



# నివి రెస్టారెంట్ ని ప్రారంభించిన ఎమ్మెల్యే

**చిట్యాల, విశాలభారతి:** మండల కేంద్రం భువనగిరి రోడ్డులో కందాటి నర్సిరెడ్డి, వినోద్ రెడ్డి లు నూతనంగా ఏర్పాటు చేసిన నివి కేఫ్ అండ్ రెస్టారెంట్ ని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి తో కలిసి ప్రారంబించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ యువత స్వయం ఉపాధి అభివృద్ధి చెందాలని నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ కస్టమర్ల మన్ననలు పొందాలని తెలిపారు. అనంతరం తుక్కుగూడలో జరుగుతున్న కాంగ్రెస్ పార్టీ జనజాతర బహిరంగ సభకు వెళ్లారు.ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి, జిల్లా కాంగ్రెస్ నాయకులు పోకల దేవదాస్, కనకదుర్గ గుడి చైర్మన్ మారగోని ఆంజనేయులు గౌడ్, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు జడల చిన్న మల్లయ్య, కౌన్సిలర్స్, వివిధ హోదాలలో ఉన్న నాయకులు తదితరులు పాల్గొన్నారు.




# మీ ఇంటికి మీ తాసిల్దార్ కార్యక్రమం

- **తాసిల్దార్ అంటే ఇలా ఉండాలి అంటున్న ప్రజానీకం**

**కరకగూడెం, విశాలభారతి :** మండలంలో ' మీ తాసిల్దార్ మీ ఇంటికి కార్యక్రమం ' కు కరకగూడెం తాసిల్దార్ నాగప్రసాద్ శ్రీకారం చుట్టారు. నాలుగో రోజులుగా పలు గ్రామాల్లో ప్రతి ఇంటికి తిరుగుతూ ఓటు ఒక వినియోగం ఓటు విలువ గురించి గ్రామస్తులకు వివరించారు. ప్రతి ఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకోవాలని అవగాహన కల్పించారు. ఓటు పేదవాడి చేతిలో వజ్రాయుధమని తెలుసుకోవాలన్నారు. శనివారం కరకగూడెంలో ప్లకార్డులు చేతిలో పట్టుకొని కార్యాలయం సిబ్బంది ,తహసిల్దార్ స్వయంగా ప్రచారం నిర్వహించారు. ప్రతి ఒక్కరు ఓటు ఒకరు వినియోగించుకోవాలని 100 శాతం మంది ఓటు హక్కును వినియోగించుకోవాలని అభ్యర్థించారు. ధన కాంక్ష లేకుండా ఓటును నిర్భయంగా వినియోగించుకున్నప్పుడే నిజమైన నాయకులు అధికారంలోకి వస్తారని తెలియజేశారు. ప్రజాస్వామ్య హక్కులను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.



# బీజేపీతోనే అభివృద్ధి సాధ్యం

**చౌటుప్పల్, విశాలభారతి:** పట్టణ కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకొని 36,37, 54, 55 బూతులలో జెండావిష్కరణ ఘనంగా నిర్వహించారు. తదనంతరం లక్కారం శివారులోని మద్ది లక్ష్మారెడ్డి గారి వ్యవసాయ క్షేత్రంలో పాలెం అశోక్ గారి అధ్యక్షతన సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా చేసిన మున్సిపల్ అధ్యక్షులు కంచర్ల గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ భారత దేశంలో సుస్థిర ప్రభుత్వం బిజెపి తోనే సాధ్యమని రాబోయే పార్లమెంటు ఎన్నికలలో బూర నర్సయ్య గౌడ్ ని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో భూత అధ్యక్షులు వంగాల రమాకాంత్ గౌడ్గజం ఆనంద్, దొమ్మాటి రాజశేఖర్ రెడ్డి, కానుగు శేఖర్ నాయకులు కట్టా కృష్ణ,కంచర్ల వెంకటరెడ్డి, కానుగు కొండల్,గుండెబోయిన నరసింహ తదితరులు పాల్గొన్నారు.

# బాంబు తయారీ కేంద్రంలో భారీ పేలుడు

- నిర్వాహకునికి,ఇద్దరు మహిళలకు గాయాలు
- బాంబు విస్ఫోటనానికి ధ్వంసం అయిన తలుపులు
- గుట్టుగా సాగుతున్న బాంబు తయారు కేంద్రం నిర్వహణ

**చిట్యాల, విశాలభారతి:** అనధికారికంగా బాంబుల తయారీ కేంద్రాలు ఏర్పాటు చేసి ఇష్టానుసారంగా బాంబులు తయారు చేస్తున్నారు. దీంతో సరైన ముందు జాగ్రత్తలు తీసుకోకపోవడంతో ప్రమాదాలు జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలోనే చిట్యాల మున్సిపాలిటీ కేంద్రం 5వ వార్డు సంతోష్ నగర్ కాలనీలో బాంబులు తయారు చేస్తున్న భవనంలో భారీ పేలుడు సంభవించింది. పేలుడు దాటికి తలుపులు కిటికీలు పూర్తిగా ధ్వంసం అయ్యాయి. ఈ ఘటనలో నిర్వాహకుడు గుంటూరు కి చెందిన కోటేశ్వరరావు కి ఎడమ చేయి మనికట్టువరకు చిద్రమై తీవ్ర గాయాలు అయ్యాయి.అతనితో పాటు అందులో పని చేస్తున్న వనిపాకల గ్రామానికి చెందిన శాంతి (33), పక్కన అద్దెకుంటున్న మేళ్లచెరువు కు చెందిన సైదమ్మ (45) గాయాలు అయ్యాయి.



సమాచారం అందుకున్న సిఐ కైగూరి నాగరాజు, ఎస్.ఐ సైదాబాబు, ఎమ్మార్వో కృష్ణ లు సంఘటన స్థలానికి చేరుకొని గాయపడ్డ వారిని చికిత్స నిమిత్తం హుటాహుటిన కామినేని ఆసుపత్రికి తరలించడం జరిగింది. నల్లగొండ డిఎస్పి కె శివరాంరెడ్డి సంఘటన స్థలానికి చేరుకొని పరిశీలించారు. ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ రామన్నపేటకు చెందిన మేకల యాదయ్య ఇంటిలో గుంటూరుకు చెందిన కోటేశ్వరరావు ఎలాంటి అనుమతులు లేకుండా బాంబు తయారీ కేంద్రాన్ని గత కొద్ది కాలంగా నడిపిస్తున్నట్టు తెలిసిందని, నిర్వాహకుడు బాంబు తయారు చేస్తున్న క్రమంలో విస్ఫోటనం జరగడంతో ఎడమ చేయి మణికట్టు వరకు తీవ్ర గాయం అయిందని, అందులో పని చేస్తున్న మహిళ, పక్కన అద్దెకున్న మరో మహిళకి కూడా గాయాలు అయ్యాయని అందర్నీ చికిత్స నిమిత్తం నార్కట్పల్లి కామినేని ఆసుపత్రికి తరలించామని ఈ ఘటనపై కేసు నమోదు చేసి విచారణ చేస్తామని తెలిపారు. బాంబుస్క్వాడ్ టీంని రప్పించి ఇంకా బాంబులు ఏమైనా ఉంటే నిర్వీర్యం చేయిస్తామని తెలిపారు.



# మోడల్ స్కూల్లో డిజిటల్ విద్య

**మరిపెడ, విశాల భారతి:** విద్యార్థులకు ఉన్నతమైన విద్యను అందించాలని, బంగారు భవిష్యత్తును అందించాలనే ఉద్దేశంతో మరిపెడ మండలంలోని ఏ ప్రైవేట్ స్కూల్లో లేని విధంగా గ్లోబల్ కేరళ మోడల్ స్కూల్ లో డిజిటల్ విద్యను అందిస్తున్నామని స్కూల్ చైర్మన్ జరుపుల కాలు నాయక్ అన్నారు. గ్లోబల్ కేరళ మోడల్ స్కూల్ ఆవరణంలో విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రుల సమక్షంలో డిజిటల్ విద్యను ప్రారంభోత్సవం చేశామన్నారు. వేగంగా ప్రపంచంలో మారుతున్న టెక్నాలజీకి అనుగుణంగా ,అంతర్జాతీయ ప్రమాణాలు కలిగిన విద్యను విద్యార్థి దశ తొలిమెట్టు నుండే అందజేస్తామన్నారు.నేటి విద్యార్థిని విద్యార్థులు డిజిటల్ విద్యను సులువుగా వేగంగా అర్థం చేసుకునే పరిస్థితుల్లో ఉన్నారు.తండ్రి లాంటి రక్షణ, తల్లి లాంటి శిక్షణ ను గ్లోబల్ కేరళ మోడల్ స్కూల్ అందిస్తుందన్నారు.



# ఘనంగా బీజేపీ ఆవిర్భావ దినోత్సవం

**చౌటుప్పల్, విశాలభారతి:** అన్ని గ్రామాలలో చౌటుప్పల్ బిజెపి మండలాధ్యక్షులు చినుకాని మల్లేష్ యాదవ్ ఆధ్వర్యంలో భారతీయ జనతా పార్టీ 44వ ఆవిర్భవ దినోత్సవ వేడుకల సందర్భంగా ప్రతి బూత్ అధ్యక్ష కార్యదర్శులు వారి వారి బూతులలో జెండా ఆవిష్కరణ ఘనంగా నిర్వహించారు. తధానంతరం టిఫిన్ బైటక్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి అసెంబ్లీ కన్వీనర్ దూడల బిక్షం,జిల్లా కార్యదర్శి బత్తుల జంగయ్య గౌడ్, ఎంపీటీసీ బోయ ఇందిరా సంజీవ, మాజీ సర్పంచ్ బాతరాజు సత్యం, బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి దిండు భాస్కర్, మండల ఉపాధ్యక్షులు పులిగిల్ల శ్రీనివాస్ చారి, మండల ప్రధాన కార్యదర్శులు లగోని పాండు, ఫకీరు శ్రీనివాస్ రెడ్డి,జిల్లా అధికార ప్రతినిధి కైరంకొండ అశోక్, మండల ఎస్సీ మోర్చా అధ్యక్షులు అల్మాసిపేట గౌతమ్ తదితరులు పాల్గొన్నారు.

# కాళేశ్వరం పై చిల్లర ప్రేలాపనలు

- పంట నష్టం పై పెదవి విప్పరేమి
- ఎన్నికల కోడ్ నడ్డు పెట్టుకొని రుణమాఫీ,500 బోనస్ లు ఎగ్గొట్టే ప్రయత్నం

**సూర్యాపేట, విశాలభారతి:** పాలన కంటే కుట్రలు కుతంత్రాలకే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రాధాన్యత ఇస్తున్నారని మాజీ మంత్రి,సూర్యాపేట శాసనసభ్యులు గుంటకండ్ల జగదీష్ రెడ్డి మండిపడ్డారు.బి ఆర్ యస్ పార్టీ పిలుపు మేరకు సూర్యాపేటలో శనివారం జరిగిన రైతు దీక్ష లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో మాజీ మంత్రి జగదీష్ రెడ్డి ప్రసంగిస్తూ కాళేశ్వరం పై చిల్లర ప్రేలాపనలు చేయడమే ఇందుకు అద్దం పడుతుందని ఆయన విరుచుకుపడ్డారు. పంట నష్టం పై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో సహా ఏ ఒక్కరూ ఎందుకు పెదవి విప్పడం లేదని ఆయన నిలదీశారు. జరుగుతున్న ఘోర కలి ని చూసి ఆత్మస్థైర్యం దెబ్బ తిన్న రైతాంగాన్ని పరామర్శించేందుకే మండు టెండలను ఖాతరు చెయ్యకుండా బి ఆర్ యస్ అధినేత కేసీఆర్ పోలం బాట పెట్టారన్నారు.ఇవేమీ పట్టని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో సహా అధికార పార్టీ యంత్రాంగం మొత్తం క్రికెట్ మోజులో నిమగ్నమయ్యారని ఆయన విమర్శించారు. ప్రభుత్వ ద్రోహం తోటే తెలంగాణా లో పంటలు నాశనం అయ్యాయని ఆయన ఆరోపించారు. ఉమ్మడి నల్లగొండ జిల్లానుండి ప్రాతినిధ్యం వహిస్తున్న ఇద్దరు మంత్రులు గజ




దొంగల్లా దోపిడీకి పాల్పడుతున్నారని ఆయన తీవ్ర స్థాయిలో ఆరోపించారు. కాంట్రాక్టర్లను,రైస్ మిల్లర్లను బెదిరించి మరీ వసూళ్లకు పాల్పడడమే ఇందుకు నిదర్శనమన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఢిల్లీ బాస్ ల చుట్టూ తిరగడమే సరి పోతుందన్నారు. ఇక్కడ వసూలు చేసిన దోపిడీ సొత్తును ఢిల్లీ పెద్దలకు కప్పం కట్టేందుకే రేవంత్ రెడ్డి ఢిల్లీకి చక్కర్లు కొడుతున్నారన్నారు. ఎన్నికల హామిలో భాగంగ ఇచ్చిన ఋణమాఫీ, 500 బోనస్ లు ఏమయ్యాయని ఆయన సూటిగా ప్రశ్నించారు. ఎన్నికల కోడనూ అడ్డు పెట్టుకొని రుణమాఫీ, 500 బోనస్ లను ఎగ్గొట్టే ప్రయత్నం చేస్తున్నారన్నారు.



# అంగన్వాడి కేంద్రం తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

- జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్

**మహబూబాద్, విశాలభారతి**: జిల్లా కురవి మండల పరిధిలోనీ బలపాల, గజతండా, మహబూబాబాద్ పట్టణంలో, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, జిల్లా ప్రజా పరిషత్ హై స్కూల్, అంగన్వాడి కేంద్రాలు, సఖీ కేంద్రం, బాల సదనం ల ఆకస్మికంగా తనిఖీ చేశారు. బలపాలలో, జిల్లా పరిషత్ హైస్కూల్, అంగన్వాడి సెంటర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసి హై స్కూల్లో పిల్లలకు అందిస్తున్న సౌకర్యాలు త్రాగునీరు, మరుగుదొడ్లు, క్లాస్ రూమ్ ల సుందరీకరణ గురించి ప్రిన్సిపల్ ను అడిగి తెలుసుకున్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ని ఐదు హెల్త్ సబ్ సెంటర్లు ద్వారా ప్రజలకు అందిస్తున్న ఆరోగ్య సేవల గురించి ఇన్ పేషెంట్లు, అవుట్ పేషెంట్లు, వివరాలను మెడికల్ ఆఫీసర్ డాక్టర్ స్రవంతినీ, అడిగి తెలుసుకున్నారు, వేసవికాలం దృశ్య ప్రతి సబ్ సెంటర్లు ద్వారా క్షేత్ర స్థాయిలో ఆశా కార్యకర్తల వద్ద (ఓఆర్ఎస్) ప్యాకెట్లు కావలసిన మెడిసిన్ అందుబాటులో ఉంచుకోవాలని ఆదేశించారు. త్రాగునీరు సరఫరాకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా క్షేత్రస్థాయిలో అధికారులు ఏర్పాటు చేయాలని ఇప్పటికే రూపొందించిన త్రాగునీరు యాక్షన్ ప్లాన్ ప్రకారం చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.అంగన్వాడి కేంద్రాలలో గర్భిణిలు, బాలింతలు, పిల్లలకు అందిస్తున్న బలవర్ధకమైన ఆహారం గుడ్లు, పాలు, నూనె, బాలామృతం, పప్పులు సమయానికి అందించాలన్నారు. పట్టణంలోని బాలసదనం, సఖి కేంద్రాలను తనిఖీ చేసి రికార్డులను, పరిసరాలను పరిశీలించారు. నిరాధారణకు గురైన తల్లిదండ్రులు లేని పిల్లలకు స్వేచ్ఛాయుత వాతావరణంలో చదువుకునేందుకు వారి సంరక్షణ చూసుకునే విధంగా కేంద్రాలు పనిచేయాలని వారికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఆహ్లాదకరమైన వాతావరణం అందించాలని మెనూ ప్రకారం భోజనం అందించాలని వారి రక్షణ కోసం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సెంటర్ నిర్వాహకులను ఆదేశించారు.ఈ పర్యటనలో కలెక్టర్ వెంట కురవి తహసిల్దార్ యూ.సునీల్ రెడ్డి, ఎంపీడీవో వీరబాబు, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ స్రవంతి, వసతి గృహాల నిర్వాహకులు డి.లక్ష్మి, సుగుణ మనీషా కళ్యాణి తదితరులు ఉన్నారు.



# తుక్కుగూడ సభకు తరలిన కాంగ్రెస్ శ్రేణులు

**దేవరుప్పుల, విశాలభారతి:** తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో తుక్కుగూడలో నిర్వహించే జన జాతర భారీ బహిరంగ సభకు ఎమ్మెల్యే యశస్విని రెడ్డి నియోజవర్గ ఇన్చార్జి ఝాన్సీ రెడ్డిల ఆదేశానుసారం పెద్దమడూరు గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు హైదరాబాద్ తరలి వెళ్లారు.మార్గమధ్యలో ఎమ్మెల్యే యశస్విని రెడ్డిని కలిసి వారితోపాటు బహిరంగ సభకు తరలి వెళ్లారు.ఎమ్మెల్యే తో కలిసి బహిరంగ సభకు తరలి వెళ్ళిన వారిలో కాంగ్రెస్ పార్టీ యువజన నాయకుడు గోడిశాల వేణు గౌడ్ పిఏసిఎస్ డైరెక్టర్ ఆకవరం రవీందర్ రెడ్డి మాజీ సర్పంచ్ బోనగిరి నరసింహ సీనియర్ నాయకులు మెండగుజ్జుల, కుటుంబరావు నాయకపు శేఖర్ తదితరులు ఉన్నారు.



# వర్ధంతి సభను విజయవంతం చేయండి

- ఏఐకేఎంఎస్ జిల్లా అధ్యక్షుడు సనప పొమ్మయ్య

**బయ్యారం, విశాలభారతి:** అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య వ్యవస్థాపకుడు కామ్రేడ్ కానూరి వెంకటేశ్వర రావు 9వ, వర్ధంతి సభ ఏప్రిల్ 10వ, తేదీన బయ్యారంలో జరుగుతుందని, ఆ సభను విజయవంతం చేయాలని అఖిల భారత రైతుకూలీ సంఘం (ఏఐకేఎంఎస్) జిల్లా అధ్యక్షుడు సనప పొమ్మయ్య పిలుపునిచ్చారు. బయ్యారం మండలం సుద్దరేవులో కానూరి వర్ధంతి సభ పోస్టర్ ను ఆవిష్కరించిన అనంతరం ఆయన ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పోట్ల రామనర్సయ్య సాన్నిహిత్యంతో నక్సల్బరీ ఉద్యమానికి అండగా నిలబడ్డాడని, ఖమ్మంలో జరిగిన మొదటి విరసం మహాసభకు కానూరి హాజరయ్యారని అన్నారు. విరసం సభ్యుడిగా వుంటూ అనేక మహాసభల్లో పాల్గొని ప్రగతి భాగోతం తదితర కళారూపాలను నేర్పించి ప్రదర్శించాడని, కుట్ర భాగోతం రాశాడని, ఆ క్రమంలోనే 1974లో ఉస్మానియా యూనివర్శిటీలో పి.డి.యస్.యు. విద్యార్థులతో పరిచయం ఏర్పడి ముఖ్యంగా ఉస్మానియా విద్యార్థి కామ్రేడ్ జంపాల చంద్రశేఖర్ ప్రసాద్ సహాయంతో "అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య'ను నెలకొల్పారన్నారు.జార్జి రెడ్డి, శ్రీకాకుళ పోరాటం, విప్లవ సింహం రామనర్సయ్య, నీలం రామచంద్రయ్య హరికథలు, డాక్టర్ కొట్నీస్, గురజాడ, ఝాన్సీ లక్ష్మీబాయ్, భగత్సింగ్ బుర్రకథలు రాసి కళాకారులకు శిక్షణ యిచ్చారన్నారు. ఎంతోమంది అరుణోదయ కళాకారులను తీర్చి దిద్దిన జన చైతన్య దీప్తి కానూరి మృతి "విప్లవ కళా రూపాలకు" కళాకారులకు తీరని లోటని, ప్రజా కళల పట్ల ఆయనకు గల అంకిత భావాన్ని, విప్లవోద్యమ నిబద్ధతను, క్రమశిక్షణను నేటి తరాలు అంది పుచ్చుకోవాల్సిన ఉత్తమ విలువలను మనకు అందించాడని, ఆయన తన కుటుంబంపై మక్కువను ఏనాడు పెంచుకోలేదని,తన అంతిమశ్వాస వరకూ కామ్రేడ్ మావో చెప్పినట్టు సింపుల్ లివింగ్ హైథింకింగ్ ను ఆచరించిన మనిషి, చేతిలో కర్ర, చంకలో సంచి, భుజాన ధోవతితో తనకంటూ ఒక అస్థిత్వాన్ని మిగుల్చుకొని మనందరికి ఆశయాలను పంచి వెళ్ళిన కామ్రేడ్ కానూరికి విప్లవ జోహార్లు అర్పిద్దామన్నారు. కార్యక్రమంలో ఏఐకేఎంఎస్ నాయకులు మేకపోతుల నాగేశ్వరరావు, పూనెం లింగన్న, గంగారపు బిక్షపతి, తొగరు కొమరయ్య, పి వై ఎల్ రాష్ట్ర నాయకురాలు దనసరి కుమారి, సూర్నపాక రాంబాబు, అచ్చయ్య, పాషా, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.




# అరకొర సౌకర్యాల నడుమ ఉపాధి పనులు

- ఉపాధి కూలీలకు సౌకర్యాలు కల్పించాలి.
- ఎండల్లో విలవిలలాడుతున్న కూలీలు
- అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి సమస్యలు తెలుసుకొని పరిష్కరించాలి
- ఏ.ఐ.కే.ఎమ్.ఎస్ మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి

**జి. సక్రుగార్ల, విశాలభారతి:** జిల్లా వ్యాప్తంగా అరకొర సౌకర్యాల నడుమ ఉపాధి పనులు చేయాల్సిన పరిస్థితి నెలకొన్నాయని, ఉపాధి హామీ పథకం కూలీల సమస్యలను పరిష్కరించాలని అఖిల భారత రైతు కూలి సంఘం (ఏ ఐ కే ఎమ్ ఎస్ )మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి జి. సక్రు డిమాండ్ చేశారు. మహబూబాబాద్ జిల్లా, గార్ల మండలం, చిన్నకిష్టపురం గ్రామపంచాయతీలో త్రాసు పాముల కుంటలో పనిచేస్తున్న కూలీలతో మాట్లాడుతూ.. వేసవి నేపథ్యంలో మండుతున్న ఎండల్లో పనిచేస్తున్న కూలీలకు పని చేసే చోట టెంట్లు ఏర్పాటు చేయాలనీ, మంచినీటి సౌకర్యం, ఓ.ఆర్.ఎస్ ప్యాకెట్లు మెడికల్ కిట్లు, సౌకర్యాలు కల్పించాలని అన్నారు. ఉపాధి కూలీలకు 200 రోజుల పని కల్పించి, రోజుకు రు.600 కూలి పడేలా చూడాలని, అధికారులు క్షేత్ర స్థాయిలో పర్యటించి సమస్యలు తెలుసుకొని పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధి కూలీలతో పాటు, ఏ.ఐ.కే.ఎమ్.ఎస్ నాయకులు వి. సక్రు, పూలు, కొక్య, టీక్య, భాస్కర్, ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

# సికిల్ సెల్ ఎనీమియా పరీక్షలు తప్పనిసరి

- ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధి బోటుగూడెంలో వైద్య పరీక్షలు

**పినపాక, విశాలభారతి :** జీరో నుండి 40 సంవత్సరాల లోపు వారందరూ సికిల్ సెల్ ఎనీమియా పరీక్షలు తప్పనిసరిగా చేయించుకోవాలని పినపాక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఏఎన్ఎం మధులత సూచించారు. శనివారం పినపాక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యురాలు డాక్టర్ దుర్గాభవాని ఆదేశాలతో పినపాక మండలం బోటుగూడెం, గాండ్ల బయ్యారం గ్రామాలలో సికిల్ సెల్ ఎనీమియా పరీక్షలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఏఎన్ఎం మధులత మాట్లాడుతూ సికిల్ సెల్ అనీమియా అనేది వైవిధ్యమైన హిమోగ్లోబిన్ , ప్రొటీన్ల వల్ల కలుగుతుందన్నారు. కేంద్ర ప్రభుత్వం పార్లమెంటులో తాజాగా ప్రవేశపెట్టిన 2023-24



బడ్జెట్ లో సికిల్ సెల్ ఎనీమియాను సంపూర్ణంగా తుడిచిపెట్టేందుకు కార్యాచరణ ప్రకటించిందన్నారు. ఈ వ్యాధి మరో పాతికేళ్లలో కనుమరుగు కావడం లక్ష్యంతో వైద్య పరీక్షలు నిర్వహించి మందులు అందజేస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో ఏఎన్ఎం సుశీల, ఆశా కార్యకర్త జమున, అంగన్వాడి టీచర్ సావిత్రి, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరు ఓటు హక్కును వినియోగించుకోవాలి

- స్వీప్ కార్యక్రమంలో భాగంగా రంగోలి కార్యక్రమం

**పినపాక, విశాలభారతి** : ప్రతి ఒక్కరు ఓటు హక్కును వినియోగించుకోవాలని అప్పుడు మాత్రమే నిజమైన ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించుకున్న వాళ్ళం అవుతామని పినపాక ఎంపీడీవో రామకృష్ణ, తహసీల్దార్ తోట సూర్య నారాయణ తెలియజేశారు. శనివారం పినపాక మండలం ఎంపీడీఓ కార్యాలయం వద్ద స్వీప్ కార్యక్రమంలో భాగంగా ఐసిడిసి, ఐకేపీ ఆధ్వర్యంలో నిర్వహించిన రంగోలి కార్యక్రమానికి వారు హాజరై మాట్లాడారు. రంగోలి కార్యక్రమంలో మహిళలు అంగన్వాడి టీచర్లు రంగురంగుల రంగవల్లికలు వేశారు. అనంతరం మహిళలకు బహుమతులు, తినుబండారాలు అందజేశారు. ఓటు హక్కు పై ప్రతి ఒక్కరికి గ్రామ గ్రామాన అవగాహన కల్పించాలని సూచించారు. సామాన్యుడి చేతిలో ఓటు



వజ్రాయుధమని ఓటు హక్కు ద్వారా ఏం సాధించవచ్చు గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు వివరించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఐసిడిసి డిపిఓ జయలక్ష్మి, ఐకేపి ఏపీఎం జ్యోతి, ఐసిడిసి సూపర్వైజర్ సత్యవతి, అంగన్వాడి టీచర్లు, మండలంలోని మహిళలు పాల్గొన్నారు.

# చెక్ పోస్టులో గట్టి నిఘా

- స్ట్రాంగ్ రూమ్ లో సిజింగ్ నగదు, బంగారం, వెండి ఇతర వస్తువులు
- జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ ఎస్ వెంకట్రావు

**సూర్యాపేట, విశాలభారతి:** జిల్లాలో సిజింగ్ ను పకడ్బందీగా చేపడుతున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎస్. వెంకట్రావ్ అన్నారు. అక్రమ నగదు, మద్యం, బంగారం, వెండి, ఇతర వస్తువులు పట్టుకొని బాధితులు ఆధారాలు గ్రీవెన్స్ కమిటీ కి అందచేస్తే పరిశీలన తదుపరి 24 గంటల లోపు అందచేస్తున్నామని తెలిపారు. జిల్లాలో 32 బృందాలు విధుల్లో ఉన్నారని , జిల్లా అంతటా మోడల్ కోడ్ ఆఫ్ కాండక్ట్ అమలులో ఉందని ప్రజలు పూర్తిగా సహకరించాలని అన్నారు. జిల్లాలో శనివారం వరకు నగదు రూ.143.85 లక్షలు, మద్యం 11389.75 లీటర్ల విలువ రూ. 46.36 లక్షలు, 12 వాహనాల విలువ రూ.3.39 లక్షలు, బంగారం, ఇతర ఆభరణాల విలువ రూ. 113.63 లక్షలు ఇతర వస్తువుల విలువ రూ. 72.07 లక్షలు మొత్తం 379.30 లక్షలు ఉంటుందని కలెక్టర్ తెలిపారు. కలెక్టరేట్ నందు ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ ద్వారా నిరంతర పర్యవేక్షణ చేస్తున్నామని అన్నారు.



# సంక్షేమ హాస్టళ్లలో సౌకర్యాలు కల్పించాలి

- కాస్మోటిక్ చార్జీలు విడుదల చేయాలి
- ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు సూర్య ప్రకాష్.

**మహబూబాబాద్, విశాలభారతి:** భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ అధ్వర్యంలో మహబూబాబాద్ పట్టణ కేంద్రంలోని ఎస్టీ కాలేజ్ బాయ్స్ హాస్టల్ ను సందర్శించడం జరిగింది. అనంతరం ఎస్ఎఫ్ఐ జిల్లా కన్వీనింగ్ కమిటీ నాయకులు గుగులోతు సూర్య ప్రకాష్ సింహాద్రిలు విద్యార్థులతో మాట్లాడి వారి సమస్యలు తెలుసుకోవడం జరిగింది. కొన్ని తాత్కాలిక సమస్యలు ఫోన్ లో వార్డెన్ కి సూర్య ప్రకాష్ తెలియజేశారు. వార్డెన్ స్పందించి ప్రత్యేక చొరవతో వార్డెన్ తాత్కాలిక సమస్యను పూర్తిగా పరిష్కరించడం జరిగింది. అనంతరం గుగులోత్ సూర్య ప్రకాష్ మాట్లాడుతూ.. వేసవికాలం లో సంక్షేమ హాస్టల్లో ఉంటున్న విద్యార్థులకు చల్లని త్రాగు నీరు అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జిల్లాలో విద్యార్థులకు ఎలాంటి సమస్యలు వున్న వారికి అండగా ఎస్ఎఫ్ఐ ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ పట్టణ నాయకులు తరుణ్, నరేష్, హాస్టల్ విద్యార్థులు పాల్గొన్నారు.

విశాల భారతి
తెలుగు దిన పత్రిక

సినిమా
www.vishalabharati.com
epaper:vishalabharati.com

vishalabharathi Telugu Daily

08

ఆదివారం,
07.04. 2023
హైదరాబాద్

# ఫ్యామిలీ స్టార్ ను ఫ్యామిలీ ఆడియెన్స్ బాగా ఇష్టపడుతున్నారు

## సక్సెస్ మీట్ లో మూవీ టీమ్



విజయ్ దేవరకొండ హీరోగా నటించిన ఫ్యామిలీ స్టార్ సినిమా ఇవాళ వరల్డ్ వైడ్ గా థియేటర్స్ లోకి వచ్చి అన్ని చోట్ల నుంచీ సూపర్ హిట్ రెస్పాన్స్ అందుకుంటోంది. ఫ్యామిలీ ఆడియెన్స్ ఈ సినిమాకు బాగా కనెక్ట్ అవుతున్నారు. రిలీజైన ప్రతి థియేటర్ లో హౌస్ ఫుల్స్ తో ఫ్యామిలీ స్టార్ రన్ అవుతోంది. నెక్ట్ షోస్ టికెట్ బుకింగ్స్ ఫుల్ అవుతున్నాయి. ఫ్యామిలీ స్టార్ కు ప్రేక్షకాదరణ దక్కుతున్న నేపథ్యంలో చిత్ర యూనిట్ సినిమా ఆఫీస్ లో సక్సెస్ సెలబ్రేషన్స్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహిళా ప్రేక్షకులు పాల్గొని ఫ్యామిలీ స్టార్ సినిమా టీమ్ మెంబర్స్ ను సత్కరించారు. ఈ సక్సెస్ మీట్ లో నిర్మాత దిల్ రాజు మాట్లాడుతూ నిన్న మీడియా మిత్రుల కుటుంబాలతో కలిసి మా ఫ్యామిలీ స్టార్ సినిమా ప్రెస్ మీట్ నిర్వహించాం. సినిమా ఎప్పుడెప్పుడు రిలీజ్ అవుతుందా అని ఎదురుచూశాం. ఉదయం నాలుగు గంటల నుంచే యూఎస్ నుంచి మెసేజ్ స్ రావడం మొదలైంది. ఫ్యామిలీ ఆడియెన్స్ ఎక్కువగా థియేటర్స్ కు వెళ్తున్నారని చెప్పారు. హైదరాబాద్ లో మార్నింగ్ ఏడున్నరకు షోస్ మొదలయ్యాయి. నేను కూకట్ పల్లి భ్రమరాంభ థియేటర్ లో సినిమా చూశాను. 90 పర్సెంట్ యూత్ ఆడియెన్స్ థియేటర్ లో ఉన్నారు. నేను ఏ ఏ సీన్స్ లో ఆడియెన్స్ బాగా రెస్పాండ్ అవుతారు అనుకున్నానో అదే జరిగింది. సినిమా మొదలైన పది నిమిషాల వరకు ప్రేక్షకులు సైలెంట్ గా ఉన్నారు. మృణాల్ ఎంట్రీ నుంచి రెస్పాన్స్ మొదలైంది. మరికాసేపటికి సినిమాలో వాళ్లంతా ఇన్వాల్వ్ అయి ఎంజాయ్ చేయడం మొదలుపెట్టారు. యూఎస్ నుంచి వచ్చిన రిపోర్ట్ లో ఫస్టాఫ్ సూపర్బ్ గా ఉంది. సెకండాఫ్ కొంతసేపు స్లోగా ఉంది, ప్రీ క్లైమాక్స్ నుంచి మళ్లీ చాలా బాగుందని చెప్పారు. కానీ హైదరాబాద్ లో నేను చూస్తున్నప్పుడు సినిమా మొత్తం ఆడియెన్స్ ఎంజాయ్ చేస్తూనే ఉన్నారు. సెకండాఫ్ లో విజయ్, మృణాల్ కాంబో సీన్స్ కూడా వారికి బాగా నచ్చాయి. మొత్తంగా ఫ్యామిలీ స్టార్ సినిమా మేము టార్గెట్ చేసిన ఫ్యామిలీ ఆడియెన్స్ కు రీచ్ అయ్యింది. ఫ్యామిలీ ఆడియెన్స్ క్రౌడ్స్ గా థియేటర్స్ కు వెళ్తున్నారు. పర్సనల్ గా నేను, విజయ్, పరశురామ్, మృణాల్ వెళ్లి ఆ ఫ్యామిలీ స్టార్ ను సర్ ప్రైజ్ చేయబోతున్నాం. అన్నారు

## జూన్‌లో విడుదలకు సిద్ధమవుతోన్న

# 'భారతీయుడు 2'



యూనివర్సల్ స్టార్ కమల్ హాసన్, సెన్సేషనల్ డైరెక్టర్ శంకర్ కాంబినేషన్‌లో అగ్ర నిర్మాణ సంస్థ లైకా ప్రొడక్షన్స్ తో పాటు ప్రముఖ నిర్మాణ సంస్థ రెడ్ జెయింట్ బ్యానర్‌పై సుభాస్కరన్ నిర్మిస్తోన్న భారీ బడ్జెట్ చిత్రం 'భారతీయుడు 2'. వీరిద్దరి కాంబినేషన్‌లో 1996లో విడుదలైన బాక్సాఫీస్ దగ్గర సరికొత్త రికార్డులను క్రియేట్ చేసిన 'ఇండియన్' చిత్రాన్ని 'భారతీయుడు'గా విడుదల చేసింది. ఆ మూవీకి సీక్వెల్‌గా ఇప్పుడు ' భారతీయుడు 2' రూపొందుతోన్న సంగతి తెలిసిందే . భారతీయుడు సీక్వెల్ అంటే ఎలాంటి అంచనాలుంటాయో వాటిని మించేలా డైరెక్టర్ శంకర్ భారతీయుడు 2ను విజువల్ వండర్‌గా ఆవిష్కరిస్తున్నారు. అవినీతికి వ్యతిరేకంగా పోరాడే స్వాతంత్ర్య సమరయోధుడు సేనాపతిగా కమల్ హాసన్ పవర్‌ఫుల్ పెర్ఫామెన్స్ ఇవ్వటానికి రెడీ అయ్యారు. ఈ సినిమా శరవేగంగా రూపొందుతోంది. తాజాగా ఈ సినిమాను జూన్ నెలలో విడుదల చేస్తామని మేకర్స్ ప్రకటించారు. దీనికి సంబంధించిన పోస్టర్‌ను కూడా మేకర్స్ విడుదల చేశారు. పోస్టర్‌ను గమనిస్తే.. తెల్లటి ధోతి, కుర్తాలో కమల్ హాసన్ కనిపిస్తున్నారు. అవినీతికి వ్యతిరేకంగా పోరాటం అంటే ఎంత స్వచ్ఛంగా ఉండాలో అంతటి స్వచ్ఛత పోస్టర్‌ను ప్రస్ఫుటంగా కనిపిస్తోంది. జీరో టాలరెన్స్ (తప్పును అస్సలు భరించలేను) అని పోస్టర్‌పై ఉన్న లైన్ చాలా ప్రభావవంతంగా ఉంది. ఇక కమల్ హాసన్ కూడా సీరియస్, ఇన్‌టెన్స్ లుక్‌లో కనిపిస్తున్నారు. అలాగే మనదేశాన్ని అవినీతి క్యాన్సర్‌లా పట్టి పీడిస్తోంది. ఈ విషయాన్ని అందరికీ అర్థమయ్యేలా ఈ పోస్టర్‌తో వివరించే ప్రయత్నం చేశారు. ధూమపానానికి వ్యతిరేకంగా చేసిన ప్రకటనల నుంచి ప్రేరణతో ఈ పోస్టర్‌ను తయారు చేశారు. ఇది సినిమాపై మరింత ఆసక్తిని పెంచుతోంది.

# హీరోయిన్‌కి ఫస్ట్ షాక్..!



హిందీ లో సీరియల్స్ చేస్తూ క్రేజ్ తెచ్చుకున్న మృణాల్ ఠాకూర్ స్మాల్ స్క్రీన్ క్రేజ్ తోనే మరాఠి సినిమాల్లో ఛాన్స్ అందుకుంది. మరాఠి లో వరుసగా 3 సినిమాలు చేసిన అమ్మడు 2018 నుంచి 2021 వరకు హిందీలో ఏడు సినిమాల దాకా చేసింది. అందులో హృతిక్ రోషన్ తో చేసిన సూపర్ 30, జెర్సీ సినిమాలు ఉన్నాయి. ఆ తర్వాత 2022 లో సీతారామం సినిమాతో తెలుగు ఎంట్రీ ఇచ్చింది మృణాల్. అమ్మడి కెరీర్ సీతారామం ముందు వరకు ఒకలా ఉంటే ఆఫ్టర్ సీతారామం ఫుల్ జోష్ అందుకుంది. సీతారామం సినిమా తెలుగులో సూపర్ హిట్ అయ్యాక హిందీలో కూడా డబ్ చేసి రిలీజ్ చేయగా అక్కడ కూడా మంచి ఫలితాన్ని అందుకుంది. సీతారామం క్రేజ్ తో తెలుగులో హాయ్ నాన్న ఛాన్స్ అందుకున్న మృణాల్ ఆ సినిమాతో కూడా సక్సెస్ అందుకుంది. మరో పక్క బాలీవుడ్ లో కూడా వరుస అవకాశాలతో దూసుకెళ్తుంది మృణాల్ ఠాకూర్. అయితే తెలుగులో విజయ్ దేవరకొండతో చేసిన ఫ్యామిలీ స్టార్ మాత్రం అమ్మడికి షాక్ ఇచ్చింది. పరశురామ్ డైరెక్షన్ లో విజయ్ దేవరకొండ హీరోగా వచ్చిన ఫ్యామిలీ స్టార్ సినిమా టీజర్, ట్రైలర్ తో ఒక మంచి ఫ్యామిలీ ఎంటర్టైనర్ చూస్తామని అనిపించినా ఆశించిన స్థాయిలో మాత్రం లేదని చెబుతున్నారు. రిలీజ్‌కు ముందే 60 అవార్డులు అందుకున్న సినిమా! ముఖ్యంగా రెండు హిట్లు అందుకున్న మృణాల్ ఠాకూర్ ని ఫ్యామిలీ స్టార్ లో సరిగా వాడుకోలేకపోయారని అంటున్నారు. మృణాల్ హిట్ సెంటిమెంట్ ఫ్యామిలీ స్టార్ కి కలిసి వస్తుందని భావించినా సినిమా ఫస్ట్ డే మాత్రం మిక్సెడ్ టాక్ తెచ్చుకుంది. సమ్మర్ కాబట్టి ఫ్యామిలీ ఆడియన్స్ ఏమైనా ఈ సినిమాను ఎంకరేజ్ చేస్తే చెప్పలేం కానీ గీతా గోవిందం కాంబో అంచనాలను మాత్రం ఫ్యామిలీ స్టార్ అందుకోలేదని మాత్రం స్పష్టంగా అర్థమవుతుంది. అంతేకాదు తెలుగులో తన సినిమాకు ఇలాంటి రెస్పాన్స్ రావడం మృణాల్ కి షాక్ ఇచ్చినట్టే అయ్యింది. సీతారామం, హాయ్ నాన్న రెండు సినిమాలు మొదటి షో నుంచే హిట్ టాక్ తెచ్చుకున్నాయి. ఫ్యామిలీ స్టార్ మాత్రం అలా జరగలేదు. సినిమాలు హిట్లు పడుతుంటే ఛాన్సులు రావడం కామనే కానీ ఫ్లాపులు వస్తే మాత్రం స్టార్ హీరో అయినా.. స్టార్ హీరోయిన్ అయినా పక్కన పెట్టేస్తారు. సో ఫ్యామిలీ స్టార్ రిజల్ట్ మృణాల్ కెరీర్ పై ఎలాంటి ఎఫెక్ట్ పడుతుందో చూడాలి.

# ఘనంగా 'మిస్ జానకి' ప్రారంభోత్సవం




ఎన్ ఎన్ చాందిని క్రియేషన్స్ బ్యానర్ పై నాగరాజు నెక్కంటి నిర్మాణ సారథ్యంలో బిగ్ బాస్ ఫేమ్ అశ్విని శ్రీ ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం మిస్ జానకి. సతీష్ కుమార్ దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమా ఈరోజు అత్యంత ఘనంగా పూజా కార్యక్రమం నిర్వహించుకుంది. సీ కళ్యాణ్ క్లాప్ కొట్టి సినిమాను ప్రారంభించారు. ఈ సందర్భంగా మూవీ టీమ్ మీడియా సమావేశం నిర్వహించారు. మంచి కథను అందించాలనే రెండు సంవత్సరాల క్రితం రాసుకున్న కథ అని, ఇన్నాళ్లకు ఓ మంచిటీమ్ తో కుదిరింది అని నటుడు మహేష్ కుమార్ తెలిపారు. ఏప్రిల్ 20 నుంచి ఏకధాటిగా 30 రోజులు రెగ్యూలర్ షూటింగ్ జరుపుకుంటుందని, ఆ తరువాత మరో షెడ్యూల్ తో షూటింగ్ పూర్తి చేస్తామని అన్నారు. ఇది లేడీ ఓరియెంటెడ్ చిత్రం అని నటీ అశ్విని శ్రీ కు మంచి పేరుతీసుకొస్తుందని పేర్కొన్నారు. అశ్విని శ్రీ మాట్లాడుతూ.. బిగ్ బాస్ తరువాత చాలా స్టోరీలు విన్నాను కానీ మిస్ జానకి స్టోరీ విన్నప్పుడు చాలా బాగుంది. చాలా డిఫరెంట్ గా ఉందని వెంటనే ఈ సినిమానే చేయాలని ఫిక్స్ ఐనట్లు తెలిపారు. ఈ సినిమాలో తన క్యారెక్టర్ చాలా బాగుందని డీజే టిల్లు సినిమాలో రాధిక క్యారెక్టర్ ల అందరికి గుర్తుండిపోతుంది అని తెలిపారు. ఇక ప్రొడ్యూసర్ నాగరాజు నెక్కంటి కు థ్యాంక్స్ చెప్పారు. డైరెక్టర్ సతీష్ కుమార్ ఈ సినిమాతో మంచి విజయం అందుకుంటాడు అని వెల్లడించారు. డైరెక్టర్ సతీష్ కుమార్ మాట్లాడుతూ.. అవకాశం ఇచ్చిన ప్రొడ్యూసర్ నాగరాజు నెక్కంటి కు థ్యాంక్స్ చెప్పారు. అలాగే కథ నమ్మి తనతో జర్నీ చేస్తున్న నటీనటులకు, టెక్నిషన్స్ ధన్యవాదాలు తెలిపారు. ఈ సినిమా కచ్చితంగా అందరికినచ్చుతుందని త్వరలోనే షూటింగ్ ప్రారంభించి మంచి అవుట్ పుట్ ఇస్తామని నమ్మకంతో టీమ్ అంతా ఉన్నట్లు పేర్కొన్నారు.

# RGV unique "యువర్ ఫిల్మ్' ప్రకటన



RGV డెన్ వేదికగా ఈరోజు ప్రముఖ దర్శకుడు రామ్ గోపాల్ వర్మ 'యువర్ ఫిల్మ్' అనే కాన్సెప్ట్ ని ప్రెస్ మీట్ ద్వారా వివరించారు. ప్రేక్షకులే సినిమా హిట్ ఫ్లాప్ నిర్ణయిస్తారు కాబట్టి, ఆ ప్రేక్షకులే సినేమాకు సంబందించిన హీరో, హీరోయిన్, డైరక్టర్, సినిమాటోగ్రాఫర్ ఇలా అన్ని టెక్నీషియన్స్ ను RGV వెబ్సైట్ ద్వారా ఓటింగ్ పద్దతిలో, ప్రజలే ఎన్నుకుని, అందులో ముందంజలో ఉన్న వారితో సినిమా చిత్రీకరణ RGV నిర్మాతగా ఆరు నెలలలో తీసి రిలీజ్ చేస్తారు. సినిమా కథనీ RGV వెబ్సైటులో (RGVDEN.COM) ఒక రెండు లైన్లులో పెట్టి, ఆ కథ లైను నచ్చిన ఆక్టర్స్, డైరెక్టర్స్, డిఓపి, మూజిక్ డైరక్టర్ ఇలా అందరూ కూడ అప్లై చేసుకోవచ్చు, ప్రేక్షకులు ఇంటరెస్ట్ ఉండి అప్లై చేసుకున్న ప్రతి డిపార్ట్మెంట్ వారికి, ఎవరి వర్క్ నచ్చిందో వారిని ఓటింగ్ పద్ధతిలో ఎన్నుకుంటారు.. ఉదాహరణకి హీరో కొసం ఒక 1000 మంది అప్లై చేస్తే అందులో నుండి ఒక 50 మందిని RGV డెన్ టీమ్ షార్ట్ లిస్ట్ చేసి వెబ్సైట్ లో పెడతారు, ఆ తరవాత RGV పెట్టే టాస్క్ లని బట్టి వారు ఆడిషన్స్ ఇస్తూ ఉంటారు, ఆ ఆడిషన్స్ లో ప్రేక్షకులకు ఎక్కువ ఎవరు నచ్చితే అతను హీరోగా సినిమా తీస్తారు, ఇదే తరహాలో హీరోయిన్, డైరెక్టర్స్, డిఓపి ఇలా అందరూ కూడా ప్రేక్షకుల ద్వారా ఎన్నుకోబడతారు.. ప్రజల చేత, ప్రజల కొరకు, ప్రజల కోసం ఎన్నుకున్నదే ప్రజాస్వామ్యం అలానే ప్రెక్షకుల చేత, ప్రేక్షకుల కొరకు, ప్రేక్షకుల కోసం చేసే సినిమాలే ఈ యువర్ ఫిల్మ్ ఐడియా, ఈ యువర్ ఫిల్మ్ అనేది భాషతో సంబంధం లేకుండా అన్ని భాషల వారితో నిర్మాణం RGV డెన్ నుండి జరుగుతుంది

# అనారోగ్యంతో బాధపడుతున్న డిజిటల్ క్రియేటర్‌కు అశోక్ గల్లా ఆర్థిక సహాయం




యువ కథనాయకుడు అశోక్ గల్లా మానవతా దృక్పథంతో తన వంతు సాయం చేశారు. తీవ్రమైన ఊపిరితిత్తుల సంబంధిత వ్యాధితో బాధపడుతున్న ఒక మీమర్ కు వైద్య ఖర్చుల కోసం రూ.2 లక్షలు విరాళంగా అందించారు. ఏప్రిల్ 5వ తేదీన తన జన్మదినం సందర్భంగా అశోక్ గల్లా తన మంచి మనసుతో చేసిన ఈ గొప్ప పని.. ఇటీవల తెలుగుడిఎంఎఫ్‌లో చేరిన మీమర్స్ కమ్యూనిటీకి భరోసాను ఇస్తోంది. అశోక్ గల్లా జన్మదినాన్ని పురస్కరించుకుని తెలుగుడిఎంఎఫ్ ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశంలో ఆయన తన సాయాన్ని ప్రకటించారు. అశోక్ గల్లా జన్మదినం సందర్భంగా ఆయన కథానాయకుడిగా నటిస్తున్న మూడవ చిత్రాన్ని ప్రకటించడం విశేషం. చిత్ర ప్రకటన, ఈ కార్యక్రమాన్ని మరింత సందడిగా మార్చింది. ప్రముఖ నిర్మాణ సంస్థ సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ నిర్మిస్తున్న ఈ సినిమాతో ఉద్భవ్ రఘునందన్ దర్శకునిగా పరిచయమవుతున్నారు. అలాగే "హ్యాపీ బర్త్‌డే" అంటూ అశోక్ గల్లాకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలుపుతూ విడుదల చేసిన "ది స్టాచ్యూ ఆఫ్ లిబర్టీ"తో కూడిన అనౌన్స్‌మెంట్ పోస్టర్ ఆకట్టుకుంటోంది. మరోవైపు, ఇటువంటి కార్యక్రమాల ద్వారా ఆపదలో ఉన్న తమ సభ్యులకు సహకారం అందించాలని తెలుగుడిఎంఎఫ్ భావిస్తోంది. అలాగే తమ సభ్యులకు అన్ని రకాలుగా అండగా నిలుస్తూ వారి ఉజ్వల భవిష్యత్తును మెరుగైన బాటలు వేసే దిశగా నిబద్ధతతో అడుగులు వేస్తోంది. ఇటీవల, తెలుగు డిజిటల్ మీడియా ఫెడరేషన్ (TeluguDMF) దాని వ్యవస్థాపక దినోత్సవాన్ని ఘనంగా జరుపుకుంది. డిజిటల్ కంటెంట్ క్రియేటర్ల యొక్క సంక్షేమమే లక్ష్యంగా ఈ సంఘం ఏర్పడింది. సభ్యులకు వృత్తి పరంగా మెరుగైన అవకాశాలు కల్పించడంతో పాటు, ఆరోగ్య భీమా కూడా అందిస్తూ ఉన్నత ఆశయాలతో అడుగులు వేస్తోంది.



# భరతనాట్యంను ఆడియన్స్ చాలా ఎంజాయ్ చేస్తున్నారు

సూర్య తేజ ఏలే డెబ్యు మూవీ 'భరతనాట్యం'. దొరసాని ఫేమ్ కెవిఆర్ మహేంద్ర దర్శకత్వం వహించారు. పిఆర్ ఫిలింస్ పతాకంపై పాయల్ సరాఫ్ నిర్మించారు. మీనాక్షి గోస్వామి కథానాయికగా నటించారు. వేసవి కానుకగా ఏప్రిల్ 5న విడుదలైన ఈ చిత్రం అద్భుతమైన రెస్పాన్స్ తో అన్ని వర్గాల ప్రేక్షకులని అలరించి సూపర్ హిట్ సాధించి సక్సెస్ ఫుల్ గా రన్ అవుతోంది. ఈ నేపథ్యంలో చిత్ర యూనిట్ సక్సెస్ మీట్ ని నిర్వహించింది సక్సెస్ మీట్ లో దర్శకుడు కెవిఆర్ మహేంద్ర.. కొత్త హీరో, హీరోయిన్ తో కొత్త నిర్మాతలు ఎక్కడా రాజీపడకుండా ఇంత గ్రాండ్ సినిమా తీయడం, థియేటర్స్ లో విడుదల చేయడం డబుల్ టాస్క్. అన్ని సవాళ్ళని దాటుకొని ఏపీ తెలంగాణలో 150+ థియేటర్స్ లో రిలీజ్ చేయడం పెద్ద సక్సెస్ గా భావిస్తున్నాం. థియేటర్స్ లో రెస్పాన్స్ అద్భుతంగా వుంది. చూసిన ప్రతి ప్రేక్షకుడు ఎంజాయ్ చేస్తున్నాడు. హీరో హీరోయిన్ తో పాటు వైవా హర్ష పాత్రకి అమెజింగ్ గా కనెక్ట్ అయ్యారు. వస్తున్న రెస్పాన్స్ చూసి ఆంధ్రలో తొమ్మిది థియేటర్స్ ని పెంచారు. ప్రేక్షకులకు కావాల్సిన కంటెంట్ ఇచ్చాం. సినిమాలో ప్రొడక్షన్ వాల్యూస్ చాలా బావున్నాయని ప్రేక్షకులు చెబుతున్నారు. వీకెండ్స్ తో పాటు ఉగాది హాలీడేస్ కూడా మాకు హెల్ప్ అవుతాయి. సినిమా ఆడియన్స్ కి ఇంకా అద్భుతంగా రీచ్ అవుతుంది. తప్పకుండా సినిమా చూడండి. ఖచ్చితంగా ఎంజాయ్ చేస్తారు'' అన్నారు.

Published by Rajini Pagilla on behalf of Keerthi Media House, Editor : Gaddam Shyam. RNI No APTEL/2010/32877.